మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | గురువారం 6 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

# ఢిల్లీ టూర్‌లో మంత్రి లోకేష్ బిజీ



- కేంద్రం సహకారంతో రాష్ట్రం పురోగతి
- ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి
- కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- ఢిల్లీలోని మంత్రి రాజ్ నాథ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్
- అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం అన్ని విధాల సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తోందని వ్యాఖ్య
- రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

ఢిల్లీ టూర్‌లో బిజి బిజీగా ఉన్నారు మంత్రి నారా లోకేష్. కేంద్ర బడ్జెట్ ఐపోవడంతో నిధులు, ప్రాజెక్టులు రాబట్టేందుకు తీవ్రంగా ఫోకస్ చేస్తోంది చంద్రబాబు సర్కార్. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. కేంద్రమంత్రులతో నిత్యం సమావేశమవుతూ రాష్ట్రానికి రావాల్సిన దానిపై చర్చిస్తున్నారు. ఏపీ ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి - మిగతా3లో



## పవన్ కల్యాణ్‌కు అస్వస్థత

- విశాంత్రిలో పవన్ కళ్యాణ్..
- వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న పవన్
- స్పాండిలైటిస్ కూడా బాధపెడుతోందని తెలిపిన డిప్యూటీ సీఎం కార్యాలయం
- రేపటి కేబినెట్ మీటింగ్ కు హాజరుకాకపోయే అవకాశం

స్వర్ణసాగరం అమరావతి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ప్రకటించారు. వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ కూడా ఆయనను బాధపెడుతోందని వెల్లడించారు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. మరోవైపు పవన్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చివరి షెడ్యూల్ ఈరోజు ప్రారంభమయినట్టు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల నేపథ్యంలో షూటింగ్ లో ఆయన పాల్గొనలేకపోవచ్చు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో - మిగతా3లో



## కుంభమేళలో మోడీ స్నానం

- అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు ప్రధాని
- త్రివేణి సంగమంలో మోదీ పుణ్య స్నానం!
- స్నాన అనంతరం ప్రత్యేక పూజలు
- మోదీ పర్యటన నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు
- మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ సందర్శించడం ఇదే తొలిసారి.

## ఢిల్లీ పీఠం ఆ పార్టీదే



- పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్
- గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా
- మోదీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు..
- బీజేపీదే విజయం అంటున్న మెజార్టీ ఎగ్జిట్ పోల్స్!
- ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటున్న ఎగ్జిట్ పోల్స్
- బీజేపీకి 51 నుంచి 60 సీట్లు రావచ్చని పీపుల్స్ పల్స్ అంచనా


## పరిశ్రమల్లో భద్రతపై ఉన్నతస్థాయి కమిటీ

### హెటిరో ప్రమాద బాధితులను పరామర్శించిన హోంమంత్రి అనిత



స్వర్ణసాగరం విశాఖపట్నం

అనకాపల్లి జిల్లా నక్కపల్లి హెటిరో డ్రగ్స్ కంపెనీలో విషవాయువులు లీక్ అయిన ఘటనలో విశాఖపట్నం కేర్ హస్పటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ హెటిరో పరిశ్రమలో సోడియం హైపో క్లోరైడ్ గ్యాస్ లీకైన ఘటనలో 12 మంది అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. వీరిలో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం - మిగతా3లో




## ఇకపై ఛాట్ జీపీటీ, డీప్ సీక్ వాడకాన్ని ఆపాలి

- అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ఏఐ సాధనాలను ఉపయోగించటం మానుకోవాలి
- ఇక ఇప్పటికే భారత ప్రభుత్వం సొంత ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించేందుకు సన్నాహాలు
- ఆర్థికశాఖ ఆదేశించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు
- ఇప్పటికే ఇటలీ, ఆస్ట్రేలియా వంటి కొన్ని దేశాలు చైనాకు చెందిన డీప్ సీక్ వాడకంపై నిషేధాజ్ఞలు జారీ

## మళ్లీ అధికారంలోకి వస్తాం..

# 30 ఏళ్లు ఏలుతాం

- జగన్ 2.0ని చూస్తారు.. ఎవరినీ వదిలిపెట్టను
- కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వాళ్లని వదిలిపెట్టేది లేదన్న జగన్
- ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను గుర్తుకుతెచ్చుకోవాలని సూచన
- చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని లేపడమేనని ఎప్పుడో చెప్పానన్న జగన్
- ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శ
- టీడీపీ నేతలకు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని వ్యాఖ్య



స్వర్ణసాగరం అమరావతి

ఈసారి జగన్ 2.0ని చూస్తారని... కార్యకర్తల కోసం జగన్ ఎలా పని చేస్తాడో చూపిస్తానని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తొలి విడతలో ప్రజల కోసం పని చేశానని... ఆ క్రమంలో కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వలేకపోయానని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జగన్ 1.0లో కార్యకర్తలకు అంతగా చేసుండక పోవచ్చని... జగన్ 2.0లో వేరుగా ఉంటుందని చెప్పారు. విజయవాడ వైసీపీ కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. అయితే పార్టీ - మిగతా3లో

## భారత్ చేరుకున్న వలసదారుల విమానం

- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్
- చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా
- 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్‌సర్ చేరుకున్న విమానం



# ఢిల్లీ పీఠం ఆ పార్టీదే

**న్యూఢిల్లీ:** నువ్వా–నేనా అనే రీతిలో 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల' యుద్ధం ముగిసింది. భారీగా పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీలైన ఆప్, బీజేపీ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నాయి. మరోవైపు.. పోలింగ్ ముగిసిన క్షణాల్లోనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మొదలయ్యాయి. 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి రానున్నట్టు మెజారిటీ 'ఎగ్జిట్ పోల్స్' అంచనా వేశాయి. ఆప్, బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని మ్యాట్రిజ్ సంస్థ చెప్పింది. కాంగ్రెస్ మాత్రం ఒకటి, రెండు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని తేల్చేశాయి.

సీలంపూర్, జంగ్‌పూర్, అకోలా నియోజకవర్గాలు మినహా మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా ముగిసింది. కాగా.. సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయ్యింది. పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్ ఉంది. గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా కొన్ని నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాగా.. ఢిల్లీలో అంచనాలను మించి పోలింగ్ శాతం నమోదవడంతో.. అంచనాల్లో పార్టీలు తలమునకలవుతున్నాయి. 2020 ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 44.52 శాతం పోలింగ్ నమోదైంది.. 2025లో సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ గత ఎన్నికలతో పోలిస్తే



13 శాతం పోలింగ్ పెరిగింది.. పెరిగింది అనుకూల ఓటా..? ప్రతికూల ఓటా..? అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంచనావేస్తున్నాయి.. ఈ క్రమంలోనే పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ విడుదలయ్యాయి..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ ఛానెల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించాయి.. 2020 ఎన్నికలతో పోలిస్తే 13శాతం ఓటింగ్ పెరగడంతో.. ఇది గెలుపోటములపై ప్రభావం చూపనుందని పేర్కొంటున్నాయి.. ఈ సారి బీజేపీ, ఆప్ మధ్య గట్టి పోటీ ఉందని కొన్ని ఛానెళ్లు అంచనా వేశాయి.. మరికొన్ని.. బీజేపీకి అనుకూలంగా.. ఇంకొన్ని ఆప్ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నాయి..

### ప్రధాన సర్వే సంస్థలు ఏం చెప్పాయి?

ప్రధాన సర్వే సంస్థలైన పీపుల్స్ పల్స్, మ్యాట్రిజ్, జేవీసీ, పీ–మార్క్, పీపుల్స్ ఇన్‌సైట్, చాణక్య స్ట్రాటజీస్ సంస్థలు బీజేపీకే పట్టం కట్టాయి.

పీపుల్ పల్స్: బీజేపీకి 51–60, ఆప్ 10–19, కాంగ్రెస్ – జీరో

మ్యాట్రిజ్ : బీజేపీకి 35–40, ఆప్ 32–37, కాంగ్రెస్ 0–1

జేవీసీ : బీజేపీ 39–45, ఆప్ 22–23, కాంగ్రెస్ 0–2

పీ–మార్క్: బీజేపీ 39–49, ఆప్ 21–31, కాంగ్రెస్ 0–1

పీపుల్స్ ఇన్సైట్ : బీజేపీ 40–44, ఆప్ 25–29, కాంగ్రెస్ 0–1

ఛాణక్య స్ట్రాటజీస్ : బీజేపీ 39–44, ఆప్ 25–28, కాంగ్రెస్ 2–3

పోల్ డైరీ : బీజేపీ 42–50, ఆప్ 19–25, కాంగ్రెస్ 0–2

అయితే.. ఢిల్లీ ఎగ్జిట్‌పోల్స్ ప్రకారం.. బీజేపీకే స్పష్టమైన ఆధిక్యం కన్పిస్తోంది. 25 ఏళ్ల తరువాత ఢిల్లీలో బీజేపీ గెలుస్తుందని మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ చెబుతున్నాయి. ఓట్ల శాతం పెరగడంతో బీజేపీకి అనుకూలంగా ఉంటుందన్న భావన కన్పిస్తోంది. ఢిల్లీ మొత్తం 70 స్థానాలు కాగా మెజారిటీ దక్కాలంటే 36 స్థానాలు దక్కాలి. పోల్ ఆఫ్ పోల్స్‌లో కూడా బీజేపీకే ఆధిక్యం లభించింది.

# కుంభమేళలో మోడీ స్నానం

**లక్నో :** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా నలు దిక్కుల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. సంగమ్ వద్ద బోట్ ఆయన విహారించారు. ప్రధాని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. అనంతరం నదిలోకి దిగి గంగాదేవి ప్రార్థన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ప్రధానితో ఉన్నారు. ముందు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయంలో దిగిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ నుంచి అరైల్ ఘాట్‌కు వచ్చారు. ఘాట్ నుంచి పడవలో మహాకుంభమేళా జరుగుతోన్న స్థలానికి వచ్చారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ



కుంభమేళాకు హాజరవుతున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 2024 డిసెంబర్ 13న ప్రయాగ్‌రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రూ.5,500 కోట్ల విలువైన 167 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి.

ప్రయాగ్ రాజ్‌లో గత నెల 13వ తేదీన మహాకుంభమేళా ప్రారంభమైంది. కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ఒక్క భారతదేశమే కాకుండా ఇతర దేశాల నుంచి కుంభమేళాకు వచ్చి పవిత్ర స్నానాలు చేస్తున్నారు. మహాకుంభ మేళా ఇంకా 20 రోజుల పాటు కొనసాగనుంది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు కుంభమేళా జరగనుంది. ఈ రోజు ఉదయం 8 గంటల వరకు 39 కోట్లకు పైగా భక్తులు గంగా, యమునా, ఆధ్మాత్మిక సరస్వతి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.ప్రస్తుతం, మహా కుంభమేళా 24వ రోజు కొనసాగుతోంది. ఈ కుంభమేళాలో పాల్గొనేందుకు భక్తులు పోటేత్తి వస్తున్నారు.. గంగ, యమున, సరస్వతి సదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం వద్ద కోట్లాది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 39 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేసినట్లు యూపీ అధికారులు తెలిపారు. కాగా.. ఈ రోజు ఉదయం 37 లక్షల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అందులో 10 లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు తెలిపారు. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి రోజున ముగియనుంది. 45 రోజులపాటు సాగే ఈ కుంభమేళాలకు దాదాపు 50 కోట్ల మంది హాజరవుతారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు తగ్గట్లుగానే భక్తులును దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేసింది.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ–17 ఈరోజు మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇదిలాఉంటే... యూఎస్ హోంలాండ్ అధికారుల గణాంకాల ప్రకారం 20,407 మంది ఇండియన్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వీరిలో 17,940 మందిని



వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఈఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు. మొదటి విడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు.

### యూఎస్ నుంచి భారత్ చేరిన వలసదారులు ఏ రాష్ట్రాల వారు? వారినేం చేస్తారు?

అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులతో అమృత్‌సర్ చేరుకున్న యూఎస్ ప్రత్యేక విమానం తొలి బ్యాచ్‌లో 104 మంది ఉన్నారు. భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన యూస్ మిలటరీ సీ–17 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. తొలి బ్యాచ్‌లో 30 మంది పంజాబ్‌కు చెందిన వారున్నారు. హర్యానా, గుజరాత్‌లకు చెందిన వారు చెరో 33 మంది ఉన్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి చెరో ముగ్గురు, ఛండీగఢ్‌కు చెందిన వారు ఒకరు ఉన్నారు. కాగా, డిపోర్టీలలో 25 మంది మహిళలు, 12 మంది మైనర్లు ఉన్నారు. వీరిలో నాలుగేళ్ల పిల్లాడు కూడా ఉన్నాడు. 25 ఏళ్ల వయస్సులోపు వారు 48 మంది వరకూ ఉన్నారు. వీరితో విమానంలో ప్రయాణించిన వారిలో 11 మంది సిబ్బంది, డిపోర్షన్ ప్రక్రియను పర్యవేక్షించేదుకు 45 మంది అమెరికా అధికారులు ఉన్నారు.

### పోలీసు భద్రతతో ప్రత్యేక బస్సుల్లో..

కాగా, విమానాశ్రయానికి చేరుకున్న వారిని నిర్బంధంలోకి తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు లేవని చెబుతున్నారు. డాక్యుమెంట్ల వెరిఫికేషన్, వైద్య పరీక్షలు పూర్తి చేసిన తర్వాత వారిని సంబంధిత రాష్ట్రాలకు పంపుతారని తెలుస్తోంది. డిపోర్టీలను కలుసుకునేందుకు వారి కుటుంబ సభ్యులెవరూ రాలేదని కూడా అధికారులు చెబుతున్నారు. డిపోర్టీలను సొంతిళ్లకు పంపేందుకు ప్రత్యేక బస్సులను ఆయన రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని, వారి భద్రత కోసం పోలీసు సిబ్బందిని కూడా బస్సుల్లో పంపుతారని అంటున్నారు.

### ఎంతమంది యూఎస్‌లో ఉన్నారు?

యుఎస్‌లో వీసాగడువు ముగిసిపోయినా అక్కడే ఉండటం, సరైన డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఉంటున్న వారి సంఖ్య ఇతమిత్థంగా అధికారులు వెల్లడించడం లేదు. అయితే మెక్సికో, సాల్వడార్ తర్వాత చట్టవిరుద్ధంగా అమెరికాలో ఉంటున్న వారిలో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారని, వీరి సంఖ్య సుమారు 7,25,000 ఉండొచ్చని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' గణాంకాలు చెబుతున్నాయి.

## తేరే బాప్ అంటూ రెచ్చిపోయిన ఖర్గే

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో తన ప్రసంగానికి బీజేపీ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుపడటంతో ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి సమాకాలికుడిని. ఇంకా నువ్వు చిన్నపిల్లాడిడివే. కూర్చో" అని ఖర్గే గద్దించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద



తీర్మానంపై జరిగిన చర్చలో ఖర్గే మాట్లాడుతూ, అమెరికా డాలర్‌తో రూపాయి విలువ పడిపోయిందని అన్నారు. వెంటనే నీరజ్ శేఖర్ ఆయన ప్రసంగానికి అడ్డుపడటంతో ఖర్గే ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు? షట్ అప్ అండ్ సిట్" అని మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ వెంటనే ఇరువర్గాలను శాంతపరచేందుకు ప్రయత్నించారు. చంద్రశేఖర్ ఈ దేశంలోనే పెద్ద నాయకులలో ఒకరని, ఆయన గౌరవానికి కొలమానాలు లేవని అన్నారు. మాజీ ప్రధానిపై ఖర్గే చేసిన సంబోధనను ఉపసంహరించుకోవాలని కోరారు. దివంగత చంద్రశేఖర్, తాను కలిసి ఒకేసారి అరెస్టు అయ్యామని, ఆ కారణంగానే మీ తండ్రి నా సమకాలికుడని చెప్పానని ఖర్గే వివరణ ఇచ్చారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ, మీరు 'ఆప్‌కే బాప్' అనడాన్ని సమర్థించుకుంటున్నారా? మరొక గౌరవ సభ్యుడితో మాట్లాడుతూ మీరు 'ఆప్ కే బాప్' అనడం సరికాదు. దయచేసి మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోండి అని మరోసారి ఖర్గేను కోరారు. దీనిపై ఖర్గే తిరిగి మాట్లాడుతూ, ఎవరీ అవమానించడం తన అలవాటు కాదని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఎన్నోసార్లు బీజేపీ అవమానించిందని గుర్తు చేశారు. స్నానం చేసేటప్పుడు రైన్‌కోట్ వేసుకుంటారని, ఆయన మాట్లాడరని, ప్రభుత్వాన్ని నడపలేరని ఎన్నోసార్లు సభ్యులు వ్యాఖ్యలు చేశారని, కానీ మన్మోహన్ మాత్రం దేశ ప్రయోజనాల దృష్ట్యా మౌనంగా ఉండిపోయారని అన్నారు. మౌని బాబా అని పిలిచినా ఆయన మాట్లాడలేదని, వ్యక్తులను అవమానపరచడం బీజేపీ అలవాటు అయితే, అవమానాలను భరించే అలవాటు తమదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ మాజీ ఎంపీ అయన నీరజ్ చంద్రశేఖర్ 2019లో బీజేపీలో చేరారు. సోషలిస్ట్ అగ్రనాయకుల్లో ఒకరైన ఆయన తండ్రి చంద్రశేఖర్ 1990 అక్టోబర్ నుంచి 1991 జూన్ వరకూ ఆరు నెలలు దేశ ప్రధానిగా సేవలందించారు.

## స్వర్ణముఖిలో యువకుడు మృతి


స్వర్ణసాగరం వాకాడు

వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ఆముదాలపాడు గ్రామానికి చెందిన ఇన్నమాల సుకుమార్ (25) మంగళవారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న స్వర్ణముఖిలో పడిపోయాడు. రాత్రి అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో ఉదయాన్నే వెతకడం ప్రారంభించిన కుటుంబ సభ్యులకు సుకుమార్ స్వర్ణముఖిలో శవమై తేలియాడుతూ కనిపించాడు. స్థానిక వైసీపీ నేత కొడవలూరు బక్తవత్సలరెడ్డి మృతుడికి నివాళ్లర్పించి మట్టి ఖర్చులకు రూ.5వేలు అందజేశారు. అదేవిధంగా స్థానిక టిడిపి నేత రౌతు రమణయ్య ద్వారా సమాచారం అందుకున్న గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డిలు తలో రూ.5 వేలు స్థానిక నేత దువ్వూరు రమణారెడ్డి ద్వారా మృతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయనతో పాటు ఈదూరు సుధాకర్ కావలి మనోహర్, ఇంగిలాల ఏడుకొండలు, సుకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆస్తి కోసం
## తల్లిని... చెల్లిని వేధిస్తున్నాడు

గంగనపాలెం అయోధ్య బాలచంద్రయ్యశెట్టిపై తల్లి చెల్లి తాసిల్దార్‌కు ఫిర్యాదు





అంబులెన్స్ నుంచి తాసిల్దార్‌కి విన్నవిస్తున్న విజయమ్మ

స్వర్ణసాగరం వాకాడు

మండల పరిధిలోని గంగనపాలెం గ్రామానికి చెందిన అయోధ్య బాలచంద్రయ్యశెట్టి ఆస్తికోసం 14 సంవత్సరాలుగా తమను వేధిస్తున్నాడని అతని చెర నుంచి తమ భూమిని తమకు అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం అతని తల్లి అయోధ్య విజయమ్మ శెట్టి, చెల్లి బేబమ్మ తాసిల్దార్ రామయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ 13 ఎకరాల భూమిని బాల చంద్రయ్య శెట్టి చెల్లి బేబమ్మ పెళ్లికి ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కోర్టుకు పొమ్మని చెప్పారని, దీంతో 2009లో కోర్టును ఆశ్రయించారన్నారు. ఆమె ఆ 13 ఎకరాలలో అయోధ్య బాలచంద్ర శెట్టి, తల్లి విజయమ్మ, చెల్లి బేబమ్మలను ఆస్తిని పంచుకోవాలని చెప్పి తీర్పు ఇచ్చినప్పటికీ. 2012లో తల్లి విజయమ్మకు మాయ మాటలు చెప్పి సంతకాలు పెట్టించుకుని 13 ఎకరాలకు తన పేరుట పాస్ బుక్కులు చేయించుకుని, అనంతరం తల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేసారని వాపోయారు. అప్పటినుంచి తల్లి విజయమ్మ కుమార్తె బేబమ్మా దగ్గరే ఉంటుందన్నారు. 14 సంవత్సరాలగా తమను భూమిలోకి అడుగుపెట్టకుండా స్థానిక పలుకుబడితో తమరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ కుటుంబ పరిస్థితి బాగాలేదని, భర్తకు అనారోగ్యం, తన ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు, తన తల్లి విజయమ్మ మంచాన పడి ఉన్న కారణంగా కుటుంబ పోషణ కోసం కోర్టు ఆదేశాల మేరకు తమ భూమిని తమకు తన అన్న బాలచంద్రయ్య శెట్టి నుంచి విడిపించి న్యాయం చేయాలని బేబమ్మ కోరారు

## ఘనంగా పురపాలక చైర్మన్ పుట్టిన రోజు వేడుకలు

**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట ఫిబ్రవరి 05 :** సూళ్లూరుపేట పురపాలక చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు బుధవారం అభిమానుల కోలాహలం నడుమ పట్టణంలోని స్వగృహం వద్ద జరుపుకున్నారు,శ్రీమంత్ రెడ్డి ఇంటివద్ద జరిగిన పుట్టినరోజు సంబరాల్లో ముందుగా ఆయన చేతులు మీదుగా బారి కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు, దబ్బల శ్రీమంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు, మాజీ పట్టణ వైసీపీ అధక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డితో పాటు మునిసిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,వైకాపా నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు దబ్బల శ్రీమంత్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల తమ పట్ల చూపుతున్న అభిమానానికి తాము ఎల్లవేళలా ప్రజలకు తమ అభిమానులకు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని నిరంతరం తమ సమస్యలకు ప్రత్యామ్నాయం చూపే దిశగా ప్రయత్నిస్తానని దబ్బల శ్రీమంత్ రెడ్డి తన అభిమానులకు తెలిపారు.

మీ కలం - సామాజిక బలం
RNI No: APTEL/2024/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మళ్లీ అధికారంలోకి వస్తాం.. 30 ఏళ్లు ఏలుతాం

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు.

బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు.

జగన్ 1.0లో ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదట ప్రజలే గుర్తుకొచ్చి, వారి కోసం తాపత్రయపడ్డానని జగన్ తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులను చూశానని... మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను గుర్తుకు తెచ్చుకోవాలని... తనను 16 నెలలు జైల్లో పెట్టారని... తనపై కేసులు పెట్టింది కూడా కాంగ్రెస్, టీడీపీ నాయకులేనని చెప్పారు. జైలు నుంచి బయటకు వచ్చి ప్రజల అండతో ముఖ్యమంత్రిని అయ్యానని తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల్లో టీడీపీకి బలం లేకపోయినా బెదిరింపులకు, ప్రలోభాలకు గురి చేసి టీడీపీ వైపుకు తిప్పుకుంటున్నారని జగన్ మండిపడ్డారు. కొందరు ధైర్యంగా నిలబడ్డారని, వారిని చూసి గర్విస్తున్నానని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని మన ప్రభుత్వ హయాంలో నెరవేర్చామని... అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయినా తలెత్తుకుని ప్రజల దగ్గరకు వెళ్లగలమని... కానీ, టీడీపీ నేతలకు ఆ పరిస్థితి లేదని చెప్పారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని లేపడమేనని... పులి నోట్లో నోరు పెట్టడమేనని ఆనాడే చెప్పానని తెలిపారు. చంద్రబాబు సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లని చెప్పి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు కాలర్ పట్టుకుని నిలదీస్తారనే భయంతో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు.

మన ప్రభుత్వంలో ప్రతిదీ పక్కాగా జరిగిందని... చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నారనే చర్చ ప్రతి ఇంట్లో జరుగుతోందని జగన్ అన్నారు. ఇసుకను రెట్టింపు ధరలకు



అమ్ముకుంటున్నారని... ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇండస్ట్రీ నడపాలన్నా, మైనింగ్ చేసుకోవాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని... ఎమ్మెల్యే దగ్గర నుంచి చంద్రబాబు వరకు పంపకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 9 నెలల్లోనే కూటమి నేతలు దారుణంగా తయారయ్యారని అన్నారు.

అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు.

గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. 2024, మే, జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. ఈ ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హెూదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హెూదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు.

సంఖ్య బలం లేకుండా ఆ హెూదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విధితమే.

ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు. సీఎంగా వైఎస్ జగన్.. కేవలం సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. రాష్ట్రాభివృద్ధిని వదిలేశారు. దీంతో రహదారుల పూర్తి అధ్వాన స్థితిలోకి చేరాయి. రాష్ట్రానికి పరిశ్రమలు సైతం రాలేదు. ఇక ఏపీలో ఉన్న పరిశ్రమలు సైతం పక్క రాష్ట్రానికి వెళ్లిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమిలోని పార్టీలకు పట్టం కట్టిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీ టూర్‌లో మంత్రి లోకేష్ బిజీ

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు.



### ప్రణాళికా బద్ధంగా కృషి..

ఈ భేటీకి టీడీపీ నేతలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు.

### కేంద్ర మంత్రి హామీ..

కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు.

### గూగుల్ క్లౌడ్

మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళు ్తందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లు, పారిశ్రామిక వాతావరణాన్ని అభివృద్ధి చేయడంపై కేంద్రమంత్రులతో చర్చించి నట్టు మీడియాతో చెప్పారు. అమెరికాలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన కంపెనీల ఫీడ్ బ్యాక్ గురించి మంత్రులకు వివరించారు.రైల్వే మంత్రి వైష్ణవ్ త్వరలో విశాఖ, తిరుపతిలలో పర్యటించి, చేపట్టిన పనులను స్వయంగా చూస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులను ఏపీకి తీసుకురావడానికి కల్పించాల్సిన వాతావరణంపై చర్చించినట్టు వివరించారు.



ముఖ్యంగా డేటా సిటీల కోసం ఏటా ప్రపంచ వ్యాప్తంగా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారు. అందులో 100 బిలియన్ డాలర్లు ఇండియాకు వచ్చే వీలుంది. మెజార్టీ వాటా ఏపీకి రావాలన్న స్వార్థం తనకు ఉందన్నారు మంత్రి లోకేష్.మరో రెండు నెలల్లో వైజాగ్‌లో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని చెప్పారు మంత్రి. శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు భూమి కోసం అన్వేషణ జరుగుతోందని వివరించారు. కాగ్నిజెంట్ ఏర్పాటుపై త్వరలో ప్రకటన వస్తుందని, ఏడాదిలో ఒక్కో ప్రాజెక్టును ఏర్పాటు చేసుకుంటూ వెళ్తామన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఏపీ సిద్ధంగా ఉందని, అందుకు కేంద్రం సహకారం కావాలని కోరినట్టు తెలిపారు. ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కోరినట్టు తెలియజేశారు.ఈ క్రమంలో మీడియా పలు ప్రశ్నలు లేవనెత్తింది. డేటా చోరీ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న ఛాలెంజ్ గురించి నోరు విప్పారు మంత్రి లోకేష్. ఎక్కడైనా డేటా చోరీ జరిగిందని నిరూపిస్తే రూ.10 కోట్లు కానుకగా ఇస్తానన్నారు. ప్రభుత్వం తరపున కాకుండా వ్యక్తిగతంగా తాను చెక్‌ను ఇస్తానని తెలిపారు. తనకు అసలు ఫోనే లేదని చెప్పిన జగన్‌కు వాట్సాప్ గవర్నెన్స్ గురించి ఏమి తెలుస్తుంది? ప్రశ్నించారు.గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు డేటా చోరీ జరిగినట్టు వైసీపీ ఆరోపించింది. గడిచిన ఐదేళ్లలో దాని ఊసే లేదన్నారు. అధినేతపై తప్పుడు కేసు పెట్టి 52 రోజులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంచారని గుర్తు చేశారు. అలాంటివాళ్లు తాను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు తప్పు చేసి ఉంటే ఊరికే వదిలిపెడతారా? మాకు ప్రజల డేటా అక్కర్లేదని, కావాల్సింది ఓటర్ లిస్టు మాత్రమేనని, అది పబ్లిక్ డాక్యుమెంట్ అని తెలిపారు.

### మిట్టల్, నిప్పాన్ ఉక్కు పరిశ్రమకు అనుమతులు ఇవ్వండి

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల మనోభావాలను అర్థం చేసుకుని నిధులు విడుదల చేసినందుకు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎపి ప్రజల సెంటిమెంట్ తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదతకు పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ శ్లాఘనీయమని అన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఎపి యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. అనంతరం అక్కడే ఉన్న మాజీ ప్రధాని దేవ గౌడను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## పరిశ్రమల్లో భద్రతపై ఉన్నతస్థాయి కమిటీ

-మొదటిపేజీ తరువాయి

హుటాహుటిన విశాఖలోని కేర్ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. వీరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చికిత్స అందించాలని సూచించారు. పరిశ్రమలలో భద్రత, పొల్యూషన్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నాం అన్నారు. పరిశ్రమల్లో భద్రత విషయంలో సమావేశం నిర్వహించాల్సి ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన సమావేశం నిర్వహించలేక పోయామని తెలిపారు. త్వరలో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. పరిశ్రమల్లో భద్రత పై హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తాం అని హెూంమంత్రి తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత సహాయక చర్యలు వెంటనే చేపట్టే విధంగా పరిశ్రమలు సిద్ధంగా ఉండాలన్నారు. కేజీహెచ్ ఘటన లో రౌడీ షీటర్ ను అరెస్టు చేశామని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కేజీహెచ్ ను త్వరలో సందర్శించి భద్రత పై సమీక్షిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మరింత నిఘా పెంచేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్‌కు అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

### స్పాండిలైటిస్ అంటే ఏమిటి?

జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది. ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

## పట్టభద్రుల ఎన్నికల్లో వలంటీర్లు

**గుంటూరు** : ఏపీలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంట్రెస్టింగ్‌గా మారాయి. రెండు స్థానాలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోల్స్ జరగబోతున్నాయి. ఈ నెల 27న జరిగే ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అయితే గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు..ఈ రెండు స్థానాలపై గురిపెట్టాయి.ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి వారి గెలుపు బాధ్యతను ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలసలతో డీలా పడిపోయిన వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని డిసైడ్ అయింది. దీంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉంటుందని భావించిన కూటమికి..వాలంటీర్ల రూపంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కూటమి పార్టీల అభ్యర్థులపై పోటీకి వాలంటీర్లు సై అంటుండటం ఆసక్తి రేపుతోంది.కృష్ణ-గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక వేడెక్కుతోంది. ప్రతిపక్షం వైసీపీ పోటీకి దూరంగా ఉండిపోవడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావించాయి కూటమి పార్టీలు. అనూహ్యంగా పోటీకి సై అంటూ వాలంటీర్లు దూసుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమకిచ్చిన మాటను తప్పారంటూ కూటమి అభ్యర్థులను దెబ్బతీయాలని భావిస్తున్నారట వాలంటీర్లు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తమలో ఒకరిని పోటీకి నిలబెట్టాలని నిర్ణయించారు.విజయవాడలో జరిగిన సమావేశంలో గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీగా వాలంటీర్ వానపల్లి శివగణేశ్, కృష్ణ-గుంటూరు నుంచి వాలంటీర్ లంక గోవింద రోజులు పోటీకి దిగనున్నారు. గత ప్రభుత్వంలో సేవలు అందించిన వాలంటీర్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కన పెట్టింది. అయితే పలుసార్లు విజ్ఞప్తి చేసినా..నిరసన తెలిపినా వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీంతో ఎమ్మెల్సీగా పోటీ చేసి తమ సత్తా చాటాలని వాలంటీర్లు భావిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి వాలంటీర్లే కారణమనే అభిప్రాయం ఉంది. క్యాడర్, లీడర్లను పట్టించుకోకుండా వాలంటీర్లకు పెద్దరికం ఇవ్వడం వల్లే కార్యకర్తలు అసంతృప్తికి లోనయ్యారన్నది కాదనలేని వాస్తవం. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటనేది పొలిటిక్స్ ఎక్స్‌పర్ట్స్ మాట. అయితే వాలంటీర్లు మాత్రం ఐదేళ్లు ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నామని, కూటమి ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రచారం చేస్తున్నారు.కూటమి గెలిస్తే వాలంటీర్ల వేతనాలను రూ.10 వేలు చేస్తామని చెప్పారని, విద్యార్హతకు తగినట్లు ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చి వాలంటీర్లు విధుల్లోనే లేరని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను మోసగించిన ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అస్త్రంగా వాడుకుని నిరసన తెలియజేస్తామంటున్నారు.ఒక్కో ఎమ్మెల్సీ స్థానంలో దాదాపు 3 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఒక్కోచోట దాదాపు లక్షన్నర ఓటర్లను చేర్పించారు. ఈ పరిస్థితుల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయంపై నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అనూహ్యంగా వాలంటీర్లు రంగంలోకి దిగడం, వారికి ఓటర్లతో నేరుగా సంబంధాలు ఉండటంతో ఎంతటి ప్రభావం చూపుతారనే చర్చ జరుగుతోంది. వాలంటీర్లు విజయం సాధించే అవకాశాలు లేకపోయినా వారికి దక్కే ఓట్లు ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేసే చాన్స్ ఉందంటున్నారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు ఉత్కంఠ రేపుతోంది. గ్రాడ్యుయేట్ పోల్స్‌లో వాలంటీర్ల ప్రభావం ఎంతుంటుందో చూడాలి మరి

## భవన నిర్మాణాలపై కొత్త మార్గదర్శకాలు

**విజయవాడ :** భవన నిర్మాణ అనుమతులపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఒక్క సీఆర్‌డీఏ మినహా రాష్ట్రంలోని అన్ని చోట్లా భవన నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.300 చ.మీటర్లు లోపు నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ను ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో సవరణలు చేశారు. ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, టౌన్‌ప్లానర్లు సైతం దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో పాటు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ప్లాన్‌ను ధ్రువీకరించి అప్లోడ్ చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే కేవలం నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పోర్టల్‌లో ప్లాన్ అప్లోడ్ నిబంధనలను సులభతరం చేసింది.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు భవన నిర్మాణ అనుమతులను మరింత సరళతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. అయితే ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా భవన యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ సీఎస్ సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు

# కేవిబిపురం మండలంలో దళితులపై ఆగని దాడులు







**నాడు అంజూరు పాలెం - నేడు మఠం దళితులు**

**మాజీ దళిత సర్పంచిపై పెత్తందార్ల దాడి**

**ఫిర్యాదు చేశాడని చితకబాదిన వైనం**

**పెత్తందార్ల అరెస్టుకు కేవీపీఎస్ డిమాండ్**

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి :

కే వి బి పురం మండలంలో దళితులపై రోజురోజుకు దాడులు జరుగుతూనే ఉన్నాయి. పెత్తందారులు దళితులపై చిన్న చూపు చూస్తూ చితకబాదుతున్నారు. కేవీబీపురం మండలంలో ఎన్నికల సమయంలో రాజుల కండ్రిగ దళితులను చితక బాధారు ఈ సంఘటనపై దళిత సంఘాలు మూకముడిగా ధర్నాలు కూడా చేశారు. ఆ సంఘటన మరువక ముందే వినాయక చవితి రోజు పెరిమిదేశం దళితుల పై దాడి చేశారు. ఆ దాడిలో దళితులకు అన్యాయం జరిగింది. ఇది ఇలా ఉండగా గత మూడు నాలుగు నెలల క్రితం అంజూరుపాలెం కులదురహంకార ఘటన జరిగింది. కాలనీ కి కాలనీనే ఖాళీ చేయాలని దళితుల ఇండ్లలోకి చోరపడి ధ్వంసం చేశారు ఈ సంఘటన మరువకముందే తాజాగా మరో ఘటన ఆ మండలంలో వెలుగు చూసింది. తమపై అధికారులకు ఫిర్యాదు చేశాడనే అక్కస్సుతో మఠం పంచాయతీ మాజీ దళిత సర్పంచిపై పెత్తందారులు బుధవారం దాడికి దిగారు. ఈ దాడిలో మాజీ సర్పంచి వెంకటయ్యతో పాటు ఆయన భార్య పెంచలమ్మలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కేవీబీపురం మండలం మఠం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కలపాటి వెంకటయ్యకు ఎంఎ రాజులకండ్రిగ రెవెన్యూలోని సర్వే నెంబర్ 448/2ఏ లో 1.39 ఎకరాల ప్రభుత్వ దరఖాస్తు భూమి ఉంది. ఆ భూమిపై తన తల్లి పెంచలమ్మకు పట్టా కూడా ఉంది. అయితే ఆ పొలానికి పక్కనే ఉన్న గల్లా సుదర్శన్ కుటుంబంతో వెంకటయ్య కు భూ వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన దాడి ఘటనలో గల్లా సుదర్శన్ కుటుంబంపై అట్రాసిటీ కేసు కూడా నడుస్తోంది. అయినా సుదర్శన్ కుటుంబం వెంకటయ్య కుటుంబాన్ని భూమిలోకి అడుగు పెట్టకుండా అడ్డుకుంటుండంతో చివరకు కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నారు. అయినా సుదర్శన్ కుటుంబం వెంకటయ్యను అడుగడుగునా అడ్డుకుంటుండడంతో ఈనెల 4వ తేదీన వెంకటయ్య సిపిఎం నాయకులతో కలిసి కేవీబీపురం తహాశీల్దారుకు సుదర్శన్ కుటుంబంపై ఫిర్యాదు చేశారు. ఇది మనసులో పెట్టుకున్న సుదర్శన్ కుటుంబం బుధవారం ఉదయం పొలం వద్దకు వచ్చిన వెంకటయ్య దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేవీబీపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**పెత్తందార్లను అరెస్టు చెయ్యాలి:కేవీపీఎస్**

పెత్తందార్ల దాడిలో గాయపడి స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మఠం మాజీ సర్పంచ్ వెంకటయ్య దంపతులను శ్రీకాళహస్తి ప్రాంత కెవిపిఎస్ నాయకులు పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఇది ముమ్మాటికీ కుల దురహంకార ఘటనేనని ఉద్ఘాటించారు. బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి-డా.యం.ఉమేష్ రావు, బీసీ విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి

తరతరాలుగా అణచివేతకు గురవుతూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన కులాల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి అని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.సమాజంలో తీవ్రమైన అణచివేతకు గురైన బిసి వర్గాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు అతని సైకో బృందం పనిచేస్తున్నదని ఉమేష్ ఆరోపించారు.

గీత కార్మికులకు ప్రత్యేకంగా పది శాతం మద్యం షాపులను కేటాయించడాన్ని జీర్ణించుకోలేని వైసిపి పెద్దలు,ఓర్వలేని తనంతో హైకోర్టులో పిటిషన్లు వేసి అడ్డుకోవడానికి ప్రయత్నించడం జగన్ రెడ్డి యొక్క జాత్యహంకార ధోరణిని తెలియజేస్తున్నదని ఉమేష్ దుయ్యబట్టారు.స్థానిక సంస్థ లలో చంద్రబాబు నాయుడు హయాంలో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను, తను అధికారం చేపట్టిన తరువాత 24 శాతానికి కుదించి సుమారు 16000 పైచిలుకు పదవులను బిసి లకు దూరం చేసిన బిసి ద్రోహి జగన్ రెడ్డి అని ఉమేష్ ఆరోపించారు.బిసి లను, బిసి నాయకత్వాలను అటు రాజకీయంగాను, ఇటు ఆర్థికం గాను అణచివేసే ధోరణిని జగన్ రెడ్డి మానుకోవాలని ఉమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ భాషా,పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు సునీల్, బిసి విభాగం నాయకులు భాస్కర్,మణి,శివ, సులేమాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నపాండూరు పిహెచ్సి కేంద్రాన్ని సందర్శించిన డిఎం హెచ్ఓ

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05



వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లావైద్యఆరోగ్య అధికారి బాలకృష్ణ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఇమునైజేషన్ అధికారిని శాంతకుమారి,జిల్లా టీబీ లెప్రసీ అధికారిని పద్మావతితో కలిసి ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. ప్రధానంగా ఓపి,డెలివరీ కేసులకు సంబంధించిన రికార్డులను డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్ పరిశీలించారు.అలాగే రక్త పరీక్ష గది, మందులు గది,డెలివరీ గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు అధిక శాతం పేద రోగులు వస్తుంటారు అన్నారు.పైగా సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్న పాండూరు వైద్యులు డాక్టర్ అనిత,డాక్టర్ లావణ్య,పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీలపైన విషం కక్కుతున్న జగన్ రెడ్డి !? వాళ్లపైన అక్కసు ఎందుకు??...

**చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల ఫైర్**

స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-5




భారతదేశ రాజకీయాలలోనే ఒక సంచలనంగా ఆంధ్ర రాష్ట్రం లో 3850 వైన్ షాపుల్లో, 10 శాతం షాపుల్ని రిజర్వేషన్ ద్వారా కల్లుగీత కార్మికులకి కేటాయిస్తే, ఓర్చుకోలేని జగన్ మోహన్ రెడ్డి తన వైసిపి నాయకులు చేత హైకోర్టులో స్టేలు కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయటం జగన్మోహన్ రెడ్డి యొక్క అహంకారానికి నిదర్శనం. బీసీలు ఆర్థికంగా ఎదిగితే చూసి ఓర్చుకోలేకనే ఈ విధంగా హైకోర్టులో, న్యాయస్థానాల్లో తన కార్యకర్తలు, నాయకులు చేత పిటిషన్లు వేయిస్తున్నాడు. అడ్డుకుంటున్నాడు. చంద్రబాబు నాయుడు బీసీలను వైన్ షాప్ యజమానులుగా, బార్ షాప్ యజమానులుగా చేసి ఆర్థికంగా ఉన్నత స్థానంలో పెట్టాలని తాపత్రయ పడుతుంటే.. చూసి తట్టుకోలేక బీసీలు కూడా వైన్ షాపులా... బీసీలకు కూడా బార్ షాపులు దక్కడమా... బీసీలు బీసీలు గానే ఉండాలి అనేటువంటి ఒక కుట్రబుద్ధితో జగన్మోహన్ రెడ్డి ఈరోజు పన్నాగాల పన్నుతున్నాడు. గతంలో అమరావతి రాజధాని పైన విషం కక్కిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు బీసీల ఎదుగుదల పైన విషం కక్కుతున్నాడు. ఏ కులం వారు ఆ కుల వృత్తి చేయాలి అని జగన్మోహన్ రెడ్డి ఇటువంటి కుట్రలకి పూనుకుంటున్నారు. బీసీలపైన విషం కక్కుతున్నాడు. బీసీలు వ్యాపారస్తులుగా మారటం జగన్మోహన్ రెడ్డికి వైసీపీకి ఇష్టం లేదా? ఎన్ని అడ్డంకులు సృష్టించిన చంద్రబాబు నాయుడు గారు న్యాయస్థానంలో దీటుగా పిటిషన్లు ఎదుర్కొని, స్టే రానీయకుండా అడ్డుకున్నది. కావున జగన్మోహన్ రెడ్డినీ పాతాళానికి తొక్కినప్పటికీ కూడా ఇంకా కూడా తన విధానంలో మార్పు రాలేదు. జగన్మోహన్ రెడ్డి యొక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తారని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అగ్రహా వ్యక్తం చేశారు. ఈ యొక్క ప్రెస్మీట్లో, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేశక్, మైనారిటీ పార్లమెంట్ సెల్ కార్యదర్శి షబ్బీర్ భాష, తెలుగు రైతు పార్లమెంట్ కార్యదర్శి బాబు నాయుడు, బిసి సెల్ పూతలపట్టు అధ్యక్షుడు ధరణి ప్రకాష్, తవణంపల్లి మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్, టిడిపి నాయకులు సురేష్, పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాగూర్ కి ఘనంగా స్వాగతం పలికిన కోలా ఆనంద్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ బుధవారం శ్రీకాళహస్తి ఆలయానికి కుటుంబ సమేతంగా ఇచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాగూర్ కి ఆలయ అతిథి గృహము లో వారికి ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం స్వామి - అమ్మవార్ల దర్శనం చేయించారు. వారికి వేద పండితులచేత ఆశీర్వాదంతో పాటు వాయులింగేశ్వరుని తీర్థ ప్రసాదాలు చిత్రపఠాన్ని అందజేశారు.

# నిధులు ఫుల్... పరిష్కారం నిల్



**ఆ నాలుగు కోట్లు ఏమయ్యాయో లెక్క తేల్చండి**

**ప్రధాన సమస్యలు గాలికి వదిలేసారు**

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

మండలంలోని పెరిందేశం, కొండల్లో ఆధవరం పంచాయ తీలకు 2023,2024 లొ ప్రత్యేక పంచాయతీల కోటా ద్వారా సుమారు రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ఆ నిధులు ఏమైయాయో లెక్కలు తేల్చా లని స.హా.చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధానకార్యదర్శి వెట్టి.భాగ్యరాజ్ సంభందిత అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం పెరిందేశం,ఆధవరం గ్రామాల పంచాయతి సెక్రటరీలను స మాచార హక్కు చట్టంద్వారా వినతి పత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ...2023,2024 ఆర్థిక సంవత్సరాలల్లో ప్రత్యే క పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ఒక్కో పంచాయతీకి సుమారురూ.2 కోట్లు చొప్పున మొత్తం రూ.4 కోట్లు కేటాయించిందని ఆయన అన్నారు.అయితే నిధులు ఏమైయ్యాయో,ఎలా ఖర్చు చేసారో,ఏయేఅభివృద్ధి పనులు చేపట్టారు అన్న వివ రాలను అధికారులు బయట పెట్టలేదని ఆయన ఆరోపించారు.ఆయా పంచాయతీలల్లో ప్రధాన సమస్యలు ప్రజలను ముప్పుతిప్పలుపెడుతున్నాయని,ఆయా నిధులు వినియోగించి ఆ సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో భాగంగా వీలైనంత త్వరగా ఆయా సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ యువత కొమ్మా బొబ్బిలి, వెట్టి,రాజేష్,తిరుమల,రామయ్య పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో యువతజీవితాలు నాశనం




**కొడవలూరు సిఐ సురేంద్రబాబు..**

కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 5: మాదకద్రవ్యాల వినియోగంతో యువత జీవితాలు నాశనమవుతాయని సీఐ సురేంద్రబాబు తెలిపారు. కొడవలూరు మండలంలోని శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంతో వచ్చే సమస్యలపై బుధవారం వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతచదువుకొని కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా, సమాజం మెచ్చేలా ఎదగాలన్నారు. మాదకద్రవ్యాలపై ఎటువంటి సమాచారం ఉన్నా తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పై సీహెచ్ కోటిరెడ్డి, ఎస్వీ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ పి గుణశేఖర్, ఏపీ యువజన సర్వీసుల శాఖ సీఈవో నాగేశ్వరరావు, మేనేజర్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం అధికారి ముంతాజ్ బేగం, తదితరులుపాల్గొన్నారు.

# జిల్లా టిపిసిసి సాంస్కృతిక సేన కార్యవర్గ ఎన్నిక



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 05

మహబూబాబాద్ జిల్లా టిపిసిసి సాంస్కృతిక సేన నూతన కమిటీ ని ఎన్నుకోవడానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ఆదేశానుసారంగా టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఆధ్వర్యంలో బుధవారం కమిటీనీ వేయడం జరిగింది. ఈ కమిటీలు జిల్లా టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు, మరియు జిల్లా పెద్దలందరి సమక్షంలో పగిడి పాల వెంకట్రావు ను ఎన్నుకోవడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా కళాకారుడిగా తన ఆట పాటలతో ఎన్నో కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తనను గుర్తించి ఇచ్చిన అవకాశాన్ని ప్రజాపాలన ప్రభుత్వంలో మనస్ఫూర్తిగా పనిచేస్తానన్నారు. డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మరియు చక్రాల రఘు కి కృతజ్ఞతలు తెలిపారు

# ఇస్కపాలెంలేఔట్ కు అనుమతులు లేవు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

తోటపల్లిగూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 5

మండల కేంద్రం. ఇస్కపాలెంలో సర్వే నెంబరు 446/1లో 3.29 విస్తీర్ణంలో వేసిన అనధికార లే అవుట్ కు ఎలాంటి అనుమతులు లేవని ఇందులో కోనుగోళ్లు అమ్మకాలు జరుపరాదనినెల్లూరు పట్టణ అభివృద్ధి సంస్థవైస్ చైర్మన్ జిల్లా పంచాయతీ అధికారి పేర్కొన్నారు.హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు ఈ బోర్డును తొలగిస్తే చట్టరీత్యాతకు చర్యలు ఉంటాయని పేర్కొన్నారు ఈఅనధికార లేఔట్ లో రిజిస్ట్రేషన్లు నిషేధమన్నారు.ప్రజలు గమనించాలని

# తెలంగాణలో కులగణన చరిత్ర

దేశంలో 1931 లో కులగణనే చివరిది

అ తర్వాత మళ్లీ ఎప్పుడు ఎక్కడ సర్వే జరగలేదు

బీసీ ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల స్థితిగతులు మెరుగు పరిచేందుకె ప్రభుత్వం సర్వే చేపట్టింది

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమేర్ జైన్.

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 05



వెనుకబడిన బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్దేశించి తొలి కుల సమగ్ర కుల గణన స్వతంత్ర భారతదేశంలో తెలంగాణలోనే జరిగిందని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుమేర్ చంద్ జైన్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ ఎస్టీ, ఎస్సీ ఇతర బలహీన వర్గాల స్థితిగతులను పెరుగుపరిచేందుకు వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, అవకాశాల కోసం ప్రాణాలికలను రూపొందించి అమలు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసీల జనాభా లెక్క తేలిందని తెలిపారు. ఇది భవిష్యత్తుకు మోడల్ గా మారుతుందని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఈ నివేదిక ప్రామాణికంగా ఉంటుందన్నారు.తెలంగాణ కులగణన స్వాతంత్ర భారతదేశంలోనే ఓ చరిత్ర సృష్టించిందన్నరు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, కు డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు

# తపాలా జీవిత భీమాను సద్వినియోగం చేసుకోండి..



## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల సమావేశంలో ఏఎస్ పి ఎస్ ఆర్ కె హెచ్ ప్రసాద్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 5

తపాలా శాఖలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, సేవింగ్స్, సుకన్య సమృద్ధి యోజన,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఐపిపిబి బ్యాంకింగ్ సేవలు, స్టాంప్స్ కలెక్షన్,మెయిల్స్, పార్సెల్ వంటి పథకాలు ఉంటాయని,వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను భాగస్వామ్యులను చేయాలని నెల్లూరు డివిజన్ హెడ్ క్వార్టర్స్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్. ఆర్. కె. హెచ్. ప్రసాద్ అన్నారు.నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సోంపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం తోటపల్లి గూడూరు, బ్రాహ్మదేవం ఉపతపాలా కార్యాలయంలో గ్రామీణ పోస్టల్ ఉద్యోగులతో ఆయన అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులు పోస్టల్ సేవలను గురించి ప్రజలకు వివరించాలన్నారు.అలాగే నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సోంపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ తపాలా జీవిత భీమాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దేశంలోనే మొట్టమొదటి సారిగా భీమాను తపాలా శాఖ 1884న ప్రారంభించిందని తెలిపారు.ఇతర భీమా సంస్థల కన్నా తపాలా జీవిత భీమా తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు, బ్రాహ్మదేవం సబ్ పోస్టు మాస్టరులు ఎమ్. కృష్ణారావు, వై. రాంబాబు,మెయిల్ ఓవర్ సీర్ సిహెచ్.వెంకయ్య,జి.డి.ఎస్.స్టాఫ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెన్నైలో శ్రీసిటీ-శ్రీవాణి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు





శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05, 2025:

శ్రీసిటీ ప్రాంతంతో పాటు పరిసర జిల్లాలు, రాష్ట్రాల వరకు శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య వేదిక శ్రీవాణి కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాభిమానులను అలరిస్తోంది. ఇటీవల చెన్నైలోని వివిధ ప్రాంతాలలో స్థానిక సంస్థల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస పెరుమాళ్ ఆలయ కుంభాభిషేకం, త్యాగరాజ సంకీర్తనార్చన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంది.

వైభవంగా శ్రీ శ్రీనివాస పెరుమాళ్ ఆలయ కుంభాభిషేక మహోత్సవం ...చెన్నై రాయపేటలోని శ్రీదేవి భూదేవీ సమేత శ్రీ శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో గత సోమవారం శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆధ్వర్యంలో కుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో తమిళనాడు ప్రభుత్వ హిందూ మత పరిరక్షణ, ధార్మిక సంస్థల శాఖ మంత్రి పి.కే.శేఖర్ బాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రివర్యులు, ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులకు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కే.ఈ.హెచ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆలయ ధర్మకర్త వసంత్ కుమార్, ఆలయ కమిటీ కార్యదర్శి పి.రవీంద్ర కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అలాగే, కుంభాభిషేకానికి ముందు రోజున శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి నేతృత్వంలో వేద పండితులు యాగాలు, విశేష పూజలు, ధార్మిక ప్రవచనం, వేదపారాయణం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు స్వామి వారికి భక్తి పూర్వకంగా, పూర్ణకుంభ స్వాగతం పలికారు. 200 సంవత్సరాల చరిత్ర గల ఈ ఆలయాన్ని సమగ్రంగా పునరుద్ధరించిన అనంతరం నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తుల విశేష ఉత్సాహాన్ని చాటింది. ఈ ఆలయానికి సంబంధించి ఇది 2500వ కుంభాభిషేకం కావటం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. విశేష సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి వారి కృపను పొందారు.

అలరించిన త్యాగరాజ సంకీర్తనార్చన విభావరి ...

చెన్నై వేద విజ్ఞాన వేదికతో కలసి సంయుక్తంగా చెన్నైలోని ఆంధ్రా క్లబ్ గోదావరి హాలులో చేపట్టిన త్యాగరాజ సంకీర్తనార్చనా విభావరిలో కుమారి మల్లాది అనూష బృందం త్యాగరాజ కీర్తనలను శ్రావ్యంగా ఆలపించి అలరించారు. నెల్లూరుకు చెందిన కుమారి మల్లాది అనూషతో పాటు, బృందంలో తిరుపతికి చెందిన సాయి శివ శ్రవణ్, అక్కిశెట్టి నరేష్, చెన్నైకి చెందిన కుమారి పవిత్ర పాల్గొన్నారు. వీరు ఆలపించిన 'వందనము రఘు నందనా సేతుబంధన, సామజ వరగమన, ఎందరో మహానుభావులు, రామ కోదండ రామా కల్యాణ రామ', వంటి వివిధ త్యాగరాజ కీర్తనలు ఆహూతులకు వీనుల విందు చేశాయి. ఇందులో వయోలిన్ పై సంకీర్తకుమార్ (తిరుపతి), మృదంగంపై కృష్ణవంశి (తిరు పతి) వాద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవీంద్ర సన్నారెడ్డి, వేద విజ్ఞాన వేదిక అధ్యక్షులు జేకే రెడ్డి, కార్యదర్శి కందనూరు మధు తదితరులు ఘనంగా సత్కరించారు. ఆస్కా అధ్యక్షులు సుబ్బారెడ్డి, అనేక మంది తెలుగు ప్ర ఎముఖులు, సాహితీ వేత్తలు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో కళాశాలకు గుర్తింపు తీసుకురావాలి

## సీనియర్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుకల్లో ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి

సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05



విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి కోరారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీనియర్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఇంటర్ విద్య పునాది వంటిది అన్నారు.ఇటు సాధారణ విద్య అటు సాంకేతిక విద్యలు అభ్యసించడానికి ఇంటర్ విద్య పూర్తయిన తర్వాతనే వీలవుతుందన్నారు.అయితే ఇంటర్ విద్యకు సంబంధించి అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని వాటి మూలాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.ఎంతో శ్రమించి వారి పిల్లలను తల్లిదండ్రులు చదివిస్తారన్నారు.కానీ తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం విద్యార్థులు కొందరు క్రమశిక్షణను తప్పడం ఆందోళన కలిగిస్తున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థులు విద్య నభ్యసిస్తే భవిష్యత్తు బంగారు బాటవుతుంది అన్నారు.ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచి అయిన పాఠ్యాంశాలపై దృష్టి సారించి చదువుకుంటే ఉత్తమ ఫలితాలకు డోకా ఉండదన్నారు.అందువల్ల ప్రతి విద్యార్థి పట్టుదల క్రమశిక్షణతో చదువుకోవాలని ఆయన కోరారు. తదనంతరం క్రికెట్,వాలీబాల్,కబాడీ ,కోకో, రన్నింగ్ రేస్ తదితర పోటీల్లో విజేతులైన పలు వురు విద్యార్థులకు ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి,అధ్యాపకులు పలువురు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సీనియర్స్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిల్ కుమార్,రాజేష్ ,శివరాం ,సురేష్,సలీం అమీన్,సుధీర్ కుమార్,దస్తగిరి, కృష్ణవేణి,గీత, ఇంటర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటు బాధితులకు సి. హెచ్.సీ వీ.కోట లో ఉచితంగా ఇంజక్షన్



వి.కోటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 05:-

చిత్తూరు జిల్లా వీ.కోటమండల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గుండెపోటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్:మురళీ మాట్లాడుతూ మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా వయస్సు తో సంబందం లేకుండా హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది, అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంటలోపు అత్యవసర ఇంజక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది, అయితే ఇది కాస్త ఖర్చుతో కూడుకున్నది, ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడం,ఆర్థిక సమస్యల కారణంగా సరైన సమయం లో వైద్యం అందక గుండెపోటు తో మరణించే వారి సంఖ్య అధికమవుతోంది, ఈ నేపథ్యం రాష్ట్ర ప్రభుత్వం. దీని పై దృష్టి సారించి. గుండె నొప్పి రోగులకు మేలు చేకూరేలా చర్యలు చేపట్టింది, అందులో బాగంగా వీ కోట సామాజిక ఆరోగ్య కేంద్రం నందు గుండెపోటుకు గురి అయిన వారికి 42000 కరీదు గల ఇంజక్షన్ పూర్తిగా ఉచితంగా గుండెకు సంబంధించిన రోగులకు ఇవ్వడం జరుగుతుందని, గుండెకు సంబంధిత రోగులుపరిక్షలు చేయెంచుకొనిసదరు అవకాశాన్ని వినియోగించుకోవాలని డా :మురళీ కోరారు.ఈ కార్యక్రమానికి డా:ప్రవీణ్ కుమార్ , డాక్టర్ సంపత్ కిరణ్, డాక్టర్ కల్పణ, డాక్టర్ అశ్విని, ప్రమీల మరియు ఆసుపత్రి సిబ్బంది , రోగులు పాల్గొన్నారు

# పోలేరమ్మ జాతరలో మళ్లీ విషాదం...



. పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 5.

మండలంలోని జీలపాటూరు గ్రామంలో బుధవారం చేపట్టిన పోలేరమ్మ జాతర సందర్భంగా గ్రామానికి చెందిన మగ్గం నరసయ్య(35) అనే పోలీస్ కానిస్టేబుల్ హఠన్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు గ్రామ దేవత పోలేరమ్మ జాతర సమయంలో అశుభం చోటు చేసుకుంటుండేది. 38 ఏళ్ల కిందట పోలేరమ్మ జాతర చేపట్టగా అదే సమయంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్వర్ణముఖి నది దాటుతూ మృత్యువాత పడ్డాడు. దాంతో అప్పటి నుంచి గ్రామ దేవత పోలేరమ్మ జాతరను గ్రామంలో చేపట్టలేదు. అయితే 38 ఏళ్లు తర్వాత మళ్లీ గ్రామదేవత పోలేరమ్మ జాతర బుధవారం మహా వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో అప్పటిదాకా ఉత్సవ మూర్తిని ఊరేగిస్తున్న నరసయ్య ఇంటి వద్దకు వచ్చేసరికి అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చేందుకు ఇంట్లోకి వెళ్లి బాత్రూం లో ఒక్కసారిగా కుప్పు కోల్పోయాడు. దాంతో గ్రామంలో విషాదం నెలకొన్నది. మృతునికి భార్య పార్వతి, తల్లి చెంగమ్మ ఉన్నారు. ఇంకా ద డిసెంబర్ 25న నరసయ్య పార్వతీ వివాహం చేసుకోవడం జరిగింది. గ్రామ దేవత పోలేరమ్మ జాతర రోజే గ్రామంలో నరసయ్య మృతితో విషాదం నెలకొనడం ఒక్కసారిగా గ్రామమంతా ఉలిక్కిపడింది. గ్రామస్తులంతా బిక్కుబిక్కుమంటూ భయాందోళనలు చెందుతున్నారు.

# వంగిపూడి సుబ్బమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 5



మండలంలోని సౌత్ ఆములూరు అరుంధతి వాడకు చెందిన వంగిపూడి సుబ్బమ్మ అనారోగ్యంతో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతుంది..ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వైద్యశాలకు వెళ్లి సుబ్బమ్మ ను పరామర్శించారు ఆమె ఆరోగ్య స్థితి పై ఆమె కుమారుడు విజయ్ కుమార్ ఎమ్మెల్యేకి పరిస్థితిని వివరించారుఆమె త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు

స్వర్ణసాగరం



# చల్లంగా దీవించమ్మా..పోలేరమ్మా..

### అంగరంగ వైభవంగా గ్రామ దేవత జాతర.....

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 5.

అమ్మా.... జనని మా కష్టాలు తొలగించి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ నెత్తి మీద పెట్టుకున్న వేపాకు, అంబలి కుండలను అమ్మవారి సన్నిధిలో ఉంచుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోలేరమ్మను వేడుకున్నారు. మండలంలోని జీలపాటూరు గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ జాతరను బుధవారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 38 ఏళ్ల తర్వాత గ్రామస్తులంతా కలిసి జరుపుకున్న ఈ జాతరకు వేరువేరు రాష్ట్రాలు దేశాల నుండి కూడా అధిక సంఖ్యలో బంధువులు తరలివచ్చారు. ప్రతి ఏటా గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈ జాతర 38 ఏళ్ల కిందట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గొంజి కొమ్ములను తీసుకుని గ్రామానికి సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిని దాటుతుండగా వరద ప్రవాహంలో కొట్టుకొని పోయి మృతి చెందాడు. దాంతో ఆనాడు ఆగిపోయిన అమ్మవారి జాతరను తిరిగి స్థానిక సర్పంచ్ కందమూడి శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి మళ్లీ ఇప్పుడు కొనసాగించడంతో





భారీగా భక్తజనం తరలివచ్చారు. గ్రామంలోని ప్రధాన వీధులను విద్యుద్దీపాలు, దేవుని ప్రతిమలతో అందంగా అలంకరించారు. మామిడి తోరణాలు చలువ పందాలతో అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని అందంగా ఏర్పాటు చేశారు. మంగళ వాయిద్యములు, మేళ తాళాలు నడుమ అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్చారణలతో కర్పూర హారతులు పట్టి కుంకుమార్చన పూజలు చేశారు. బాణాసంచా కాల్చితో డప్పుల మోతల నడుమ ఉత్సవ మూర్తిని ప్రధాన వీధుల్లో ఊరేగిస్తూ మంగళ హారతుల పట్టి ఎదుర బలులు సమర్పించారు. సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ,, స్థానిక సర్పంచ్ శివకుమార్, టిడిపి జిల్లా ఉపాధ్య క్షుడు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాలయ్య, ప్రసాద్, పాండురంగయ్య కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఇంటింటా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# పేదింట మెరిసిన విద్యా కుసుమం.

### ఎంబీఏలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని మౌనిక...

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 5.

వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు కుమార్తెలను ఉన్నత చదువులు చదివించాలని సంకల్పంతో తాను పడే కష్టాలు బిడ్డలు ఎదుర్కొన కూడదని ఉద్దేశంతో ఇద్దరు కుమార్తెలను మాస్టర్ డిగ్రీలు చేయించగా వారిలో చిన్న కుమార్తె ఎంబీఏలో కళాశాల టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించి అందరి ప్రశంసలు పొందుతుంది. మండలంలోని చిల్లకూరు గ్రామం అరుంధతి కాలనీకి చెందిన వంకపూరి రమణమూర్తి, మల్లమ్మ దంపతులకు పుష్పాంజలి, మౌనిక ఇద్దరు కుమార్తెలు. మల్లమ్మ అతి తక్కువ వేతనంతో అంగన్ వాడి వర్కర్ గా పనిచేస్తుంది. రమణమూర్తి చిన్నచిన్న వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ తమ ఇద్దరు కుమార్తెలను మాస్టర్ డిగ్రీలు చేయించారు. పెద్ద కుమార్తె పుష్పాంజలి తిరుపతి మహిళా





యూనివర్సిటీలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో ద్వితీయ సంవత్సరం చదువు తుంది. చిన్న కుమార్తె మౌనిక చిన్నతనం నుండి విద్య పట్ల అపారమైన మక్కువతో శ్రద్ధగా చదువుతుంది. స్థానిక ప్రభుత్వం పాఠశాలలో 1 నుండి 5 వరకు చదివి 6 నుండి 10 వరకు పుదూరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివింది. ఇంటర్మీడియట్ గూడూరు సెంట్ మేరీ జూనియర్ కళాశాలలో పూర్తి చేసింది. బిఎస్సి గూడూరు డిఆర్డబ్ల్యూ కళాశాలలో పూర్తిచేసిన మౌనిక అదే కళాశాలలో ఎంబీఏ చదివి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో 80% మార్కులతో కళాశాల టాపర్గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. దాంతో గత నెల 28న సింహపురి యూనివర్సిటీ ఆచార్యుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నది. రెక్కాడితే గాని పూట గడవని కుటుంబానికి చెందిన మౌనిక చదువు పట్ల శ్రద్ధతో ఉన్నత చదువుల్లో గోల్డ్ మెడల్ సాధించడం పై తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్థానికులు తదితరులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# కట్టడమేలా.. కొట్టడమేలా..!!





స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయాధికారులు తీరు నానాటికి తీసి కట్టుగా మారుతుంది. ఒకరు చెప్పారని కట్టడం..మరొకరు తిట్టారని కొట్టడం వీరికి పరిపాటిగా మారుతోంది. ఆలయ అధికారుల అనాలోచిత నిర్ణయాలు వెరసి..భక్తుల సొమ్ము వృధా అవుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలోని పాలకమండలి ఆధ్వర్యంలో శివయ్య గోపురం నుంచి తిరుమంజనం గోపురం వరకు రూ.27 లక్షలు ఆలయం సొమ్ము వెచ్చించి ప్రహరీ గోడను కట్టారు. గత ఏడాది శివరాత్రి ఉత్సవాల సమయంలో ఈ ప్రహరీ గోడ అంశం పెద్ద దుమారాన్ని రేపింది. మాస్టర్ ప్లాన్ జోన్ లో ప్రహరీ కట్టడం కూడా విమర్శలకు దారితీసింది. అయినా అధికారులు ముందుకే వెళ్లారు. అయితే సరిగ్గా ఏడాది తిరగకముందే ఆ ప్రహరీ గోడను రామాలయం సమీపంలో 30 అడుగుల మేర బుధవారం ఇంజినీరింగ్ అధికారులు కూల్చేశారు. భక్తుల సొమ్ము వెచ్చించి కట్టడమేలా..!! చివరకు నాలుక కరుచుకొని కొట్టడమేలా..!! అంటూ పట్టణ ప్రజలు నుంచి బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. లి అడ్డుగా ఉన్న భాగాన్ని తొలగిస్తున్నాం : మురళీధర్ రెడ్డి, ఆలయ ఈఈ రామాలయం సమీపంలోని మూడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అడ్డుగా ఉన్న 30 అడుగుల ప్రహరీ భాగాన్ని మాత్రమే తొలగిస్తున్నాం. మూడు రోడ్ల కూడలిని మరింత విస్తరించడమే కాకుండా, అందంగా తీర్చిదిద్దేందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు పనులు చేపడుతున్నాం.

# వీరజవాన్ కర్మక్రియల్లో పాల్గొన్న మండల టిడిపి నాయకులు




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 5

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమానుపెంట పంచాయతీకి చెందిన కార్తీక్ వీర జవాన్ ఇటీవల కాశ్మీర్లో ఉగ్ర దాడిలో వీర మరణం పొందారు బుధవారం కార్తీక్ స్వగ్రామం ఎగువ రాగిమానుపెంట నందు వీరజవాన్ కార్తీక్ యాదవ్ కర్మ క్రియల్లో బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ జయ చంద్ర నాయుడు,రాగిమానుపెంట క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు,జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కోదండ యాదవ్,మండల కార్యదర్శి జనార్దన్ గౌడ్, కొండేటి శివ,ఆరిఫ్,తుంబ గురుస్వామి యాదవ్,మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాగిమానుపెంట గ్రామానికి చెందిన టిడిపి క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడును వీరజవాన్ కార్తీక్ యాదవ్ దహన క్రియల్లో పాల్గొన్న అధికారులకు పత్రికా విలేకరులకు గ్రామస్థులకు సహాయ సహకారాలు అందించినందుకు బాలకృష్ణ నాయుడు ను రాగిమానుపెంట గ్రామస్థులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు

# మంగళ విద్యా వాణి 33 వ మాస పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్ కుమార్

బంగారుపాళ్యం. స్వర్ణసాగరం.ఫిబ్రవరి 5



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండల పరిధిలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులచే రచించిన మంగళ విద్యావాణి మాస పత్రిక 33 వ సంచిక ను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అసిస్టెంట్ కలెక్టర్ హిమ కుమార్ బుధవారం చిత్తూరు కలెక్టరేట్ నందు ఆవిష్కరణ చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి మాసపత్రికను నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఈ మాస పత్రిక నిర్వహణకు తన వంతు సహాయం అందిస్తానని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి తమ పాఠశాలలోని విద్యార్థులు హేమ, లహరి, పునీతుల చే నిర్వహించే గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమాన్ని కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ విద్యార్థుల ప్రతిభను తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత అవధాని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ మ్యాథ్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్. అరుణ శివప్రసాద్, పిల్లారప్ప, భారతి, సంపంగి పాల్గొన్నారు

# గణనాధుని సేవలో కేరళ ట్రావెన్కోర్ సంస్థానం రాణి శ్రీ లక్ష్మీ బాయి



కాణిపాకం, ఫిబ్రవరి 5 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న ట్రావెన్కోర్ సంస్థానం రాణి శ్రీ లక్ష్మీబాయి. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దర్శించుకున్న కేరళ ట్రావెన్కోర్ సంస్థానం రాణి శ్రీ లక్ష్మీ బాయి స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ ఎ .మోహన్ రెడ్డి, చరణ్ రెడ్డి, ఆలయ అర్చకులు, వేద పండితులు, రాజేష్, చంటి ,తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్



కాణిపాకం, ఫిబ్రవరి 5 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె మరియు స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, స్థానిక నాయకులు నవీన్ , వీర రాఘవ నాయుడు, బాలాజీ నాయుడు, రాంబాబు,తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ చే ప్రభుత్వాసుపత్రి మాతృమూర్తులకు బేబీకిట్ల పంపిణీ



వి.కోటస్వర్ణ సాగరంఫిబ్రవరి 05:-

చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రమైన వి.కోటలో నిత్యం పలు సమాజసేవా కార్యక్రమాలలో నిమగ్నమయ్యే అంతర్జాతీయ సంస్థ లయన్స్ క్లబ్ మరోమారు తన దాతృత్వాన్ని చాటుకుంది. క్లబ్ సభ్యులచే ప్రతినెలా మొదటి సేవా కార్యక్రమమైన వికోట ప్రభుత్వాసుపత్రి మాతృమూర్తులకు పాలు,బ్రెడ్డు, బేబికిట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆర్ ధీరజ్ మాట్లాడుతూ పిల్లలకు శైశవ దశలోనే సేవాభావాన్ని అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. సమస్త మానవవాళికి సేవచేసే మహాభాగ్యం తమకు కల్గినందుకు ధన్యులమని కార్యదర్శి మురుగేష్ ,కోశాధికారి లక్ష్మణ్ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బీవీ తుకారాం ,సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక యాదవ్ కర్మ క్రియల్లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 5



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్య మండల పరిధిలోని ఎగువ రాగిమానుపెంట గ్రామానికి చెందిన పంగల కార్తీక్ యాదవ్ ఇటీవల ఉగ్ర దాడిలో మృతి చెందాగా బుధవారం రాగిమానుపెంట గ్రామంలో వీరజవాన్ కార్తీక్ యాదవ్ కర్మ క్రియలలో భాగంగా చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బంగారుపాళ్యం మండల తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ లు కార్తీక్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమం వీఆర్వో హేమచంద్ర, బంగారుపాళ్యం మండల రెవిన్యూ సిబ్బంది,మాజీ సైనికుల సంక్షేమ సంఘం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం తలకు భారం కాదు ప్రాణ రక్షణ






**ఎస్పీ ఏ. ఆర్. దామోదర్**

**పోలీస్ స్టేషన్లలో పలు రికార్డులను పరిశీలించి కీలక కేసులపై సమీక్షించిన ఎస్పీ**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చేయాలి**

**మహిళలు, చిన్నారులు, వృద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి**

**ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకోండి**

కురిచేడు, స్వర్ణ సాగరం, జనవరి 5:

గత నాలుగు రోజులుగా ప్రకాశం జిల్లా, పశ్చిమ ప్రాంతంలోని అన్ని పోలీస్ స్టేషన్ లను విస్తృతంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ తనిఖీలలో భాగంగా బుధవారం త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ పోలీసు స్టేషన్ లను మరియు త్రిపురాంతకం సర్కిల్ ఆఫీస్ లను తనిఖీ చేయడం జరిగినది. ఎస్ పి ఏ. ఆర్. దామోదర్ పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించి కీలక కేసుల పై సమీక్షించడం జరిగినది. సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ ధరించడం తలకు భారం కాదు అని ప్రాణ రక్షణ అని అన్నారు.డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, గుడ్ అండ్ బ్యాడ్ టచ్, రోడ్ సేఫ్టీ పై ప్రజలు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గత నాలుగు రోజులుగా ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, దర్శి సబ్ డివిజన్ పరిధిలోని పశ్చిమ ప్రాంతం జిల్లా హెడ్ క్వార్టర్ నుండి సుమారు150 కిలోమీటర్ల దూరంపైగా ఉన్న పలు సర్కిల్ ఆఫీసులు మరియు పోలీస్ స్టేషన్ లు, సబ్ డివిజన్ ఆఫీస్ లను విస్తృతంగా తనిఖీ చేసారు. ప్రతి పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించి, పాత




పోలీస్ క్వార్టర్స్, పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాలు, పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను క్షుణంగా తనిఖీ చేసినారు. పోలీసు స్టేషన్ ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని. ఇలానే కొనసాగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ ల పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభధ్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవాలని, ప్రతి గ్రామంలోనూ సీసీ డ్రోన్ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రతి ఒక్క కానిస్టేబుల్ గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలను వ్యాపారవేత్తలను ప్రోత్సహించేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఏర్పాటు చేసిన ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే పరిష్కారం చేయాలని అక్కడే అధికారులను ఆదేశించారు. ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ పోలీసుల వల్ల కలుగుతుందని, ఏ ఇబ్బంది వచ్చినా తక్షణమే పోలీసులు స్పందిస్తారనే భావం ప్రజలందరిలో ఉన్నదని, ఆ అభిప్రాయం పెరిగే విధంగా మనమందరం దానిని కొనసాగించాలని ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు పిల్లలు సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ముందుగా త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారు మరియు శ్రీమత్ బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవార్ల దేవస్థానములను జిల్లా ఎస్పీ ముందుగా సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి పండగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, త్రిపురాంతకం సిఐ అస్సాన్, త్రిపురాంతకం ఎస్సై శివబసవరాజు, కురిచేడు ఎస్సై శివ మరియు సిబ్బంది ఉన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

## గొర్రెపాటి శీనన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి



పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 05.

ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు గొర్రెపాటి శీనన్న పుట్టినరోజు వేడుకలకు ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శీనన్నకు శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల నరసింహారావు, నీరుకట్టు నాయబ్ రసూల్, గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, టెంకం ప్రసాదు, పసుపులేటి పవన్ కళ్యాణ్, కటకం భాను, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ రావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:



జొన్నతాళి సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్వీ రావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచి వ్యక్తిని కోల్పోయామని ఆయన మృతి విచారకరమన్నారు. ఎస్వి రావు మృతి తెలుగుదేశం పార్టీకి,ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. సమాజాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేశారని కొనియాడారు. జొన్నతాళి గ్రామాభివృద్ధికి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. సమాజానికి మంచి చేయాలని అనునిత్యం పరితపించేవారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## కంది రవిశంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి వెంకటేష్



పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 05:

ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ని తన స్వగృహంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిత్ర బృందంతో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు నాయిబ్ రసూల్, ఇండ్ల నరసింహారావు, గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, టెంకం ప్రసాదు, కటకం భాను, పసుపులేటి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న మానస నృత్య కళా బృందం

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:



రథసప్తమి సందర్భంగా తిరుమలలో జరిగినటువంటి బ్రహ్మోత్సవాలు నందు ధర్మవరం పట్టణంకు చెందినటువంటి మానస నృత్య కళాకేంద్రం బృందం పాల్గొనడం జరిగింది. ఈ వేడుకలలో గురువు డా. ఆర్. మానస, వేంకటేశ్వర స్వామి వేష ధారణలో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. కృష్ణ అన్నమయ్య వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 25 మంది పాల్గొనడం జరిగింది. అందరూ కూడా బృంద నాట్యంతో కోలాట ప్రదర్శనలతో అలరించడం జరిగింది.

## రాష్ట్రస్థాయి జంప్ రోప్ క్రీడల్లో రాణించిన పామూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు




పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 05.

కడప జిల్లా మైదుకూరులో జరిగిన జంప్ రోప్ రాష్ట్రస్థాయి సెలక్షన్స్ లో పామూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి అందరి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో 3 నిమిషాల ఎండురెన్స్ క్రీడల్లో షేక్ మన్సాద్ ఎనిమిదవ తరగతి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించారు. 30 సెకండ్ ల స్పీడు కాంబినేషన్లో మనీషా ఎనిమిదవ తరగతి సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే 30 %ఇ% 4 రిలే నందు కళాంజలి దీపిక, యోగిత ప్రియమణి 8వ తరగతి విద్యార్థులు మూడవ స్థానం బ్రాంచ్ మెడల్ సాధించారు. అపర్ణ బాల కుమారి ఫ్రీ స్టైల్ లో రెండవ స్థానం బాలుర విభాగంలో బాలాదిత్య, రామ్ చరణ్ ఆరో తరగతి 30 సెకండ్స్ స్పీడ్ నందు సిల్వర్ మెడల్ సాధించారు. వివిధ విభాగాలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుత్తి ఏడుకొండలు పాఠశాల ఉపాధ్యాయులు భోగేశ్వరరావు, ప్రభాకర్ రావు మోహన్ రావు, సుధాకర్ రావు వేణుగోపాలరావు, ఉత్తర్ రావు కళ్యాణి, రామ శివమ్మ, అరుణ విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులను వివిధ విభాగాల్లో మంచిగా తర్ఫీదు ఇచ్చిన పి డి షేక్ మస్తానీ మేడంని అభినందించారు.

## మండల పరిషత్ ఆఫీసు, సచివాలయాలను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో బి.చిరంజీవి

సి యస్ పురం, స్వర్ణసాగరం , ఫిబ్రవరి 05.



సి యస్ పురం మండల పరిషత్ ఆఫీసును జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి. చిరంజీవి సందర్శించి మండల పరిషత్ ఆఫీసు రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. తదుపరి సిఎస్పురం 1, 2 గ్రామ సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మిస్సింగ్ సిటిజన్స్ రిపోర్ట్స్ పై విచారణ చేయడం జరిగింది. సిఎస్పురం గ్రామ సచివాలయం 1లో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను సందర్శించి ఆధార్ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. రంగ సుబ్బారాయుడు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలి

**ట్రాఫిక్ ఎస్సై ఎస్.వెంకట రాముడు**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:



ధర్మవరం జిల్లా ఎస్.పి.వి.రత్న ఆదేశాలు మేరకు ధర్మవరం డి.ఎస్. పి.హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణం లో ట్రాఫిక్ బందోబస్త్ చర్యలు కట్టు దిట్టం చేశామని ధర్మవరం ట్రాఫిక్ ఎస్ ఐ ఎస్.వెంకట రాముడు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూముఖ్యం గా రహదారి భద్రతా మాసోత్స వాలు సందర్భంగా హెల్మెట్ వాడకం పై జిల్లా ఎస్ పి వి.రత్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ విషయం అందరూ గమనించాలని, ప్రతీ ఒక్కరూ ఈ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చును అని అన్నారు. రోడ్డు కు అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలుపరాదన్నారు.స్పీడ్ కు కళ్లెం వేయాలన్నారు. ట్రాఫిక్ పై ఈ మేరకు ఆటో, ఇతర వాహనాలు వారికి రోడ్డు పక్కన పండ్లు అమ్మేవారికి ఈ విషయం లో అవగాహన కల్పించామన్నారు. రోడ్డు భద్ర తా నిబంధనలు అందరూ పాటించాలన్నారు. హెల్మెట్ ధరించిన యెడల ప్రమాదాలు అరికట్టవచ్చును అన్నారు.

## హంద్రీనీవా నీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై నిరసన కార్యక్రమానికి నాయకులు తరలిరండి

**స్టుడియో శ్రీనివాస్మండల పార్టీ అధ్యక్షులు అగళి మండలం**

అగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05



అగళి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారములు రేపు గురువారం 11:10 గంటలకు రైతు లు ఎదుర్కొంటున్న సమస్య(హంద్రీనివ, కరెంట్ చార్జ్, లో వోల్టేజ్) ల పై ర్యాలి ఉంటుంది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప మరియు నియోజకవర్గంలోనీ ముఖ్యనాయకులందరు ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారు..కావునా మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, జె సి ఎస్ ఇంచార్జ్ లు, ఎంపిటీసీలు, సర్పంచులు ,పంచాయతీల ఉప సర్పంచ్లు ,వార్డ్ మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ డీలర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యకర్తలు మరియు నాయకులు హాజరు అయ్యి కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని మనవి.

స్థలం: అగళి మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి తహసీల్దార్ కార్యలయం వరకు.

# రోగుల సంతృప్తే సేవలకు ప్రాతిపదిక



**సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేయాలి**

**30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను మరింత పటిష్టంగా అమలు చేయాలి**

**ఏపీ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో రోగులు సంతృప్తి చెందడమే ప్రాతిపదికగా డాక్టర్లు పనిచేయాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జిజిహెచ్‌లు) సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళు,, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాల్ని సాధించగలుగుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో ఐవిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ పై బుధవారం వెలగపూడి ఏపి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరించుకుని సేవల్ని మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చెయిర్లు లేక గర్భిణిలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు. ఉదయం రోగుల్ని ఏ డాక్టరైతే చూస్తారో టెస్ట్ ల రిపోర్టులొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదులాధారంగా సేవల్ని మెరుగుపర్చేందుకు సూపరింటెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలందించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ సర్వే ఆధారంగా సేవల్ని ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరింటెండెంట్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇ-హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులోకొస్తే సేవలు మరింత సులభతరమవుతాయన్నారు. వైద్య విద్యా సంచాలకులు ( డిఎంఇ) డాక్టర్ నరసింహం వర్చువల్ గా పాల్గొన్నారు.

# హంద్రీనీవా నీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై నిరసన

**ఆనంద రంగారెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి**


ఆగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05



రేపు గురువారం ఉదయం 10:30 గంటలకు శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర శాసనసభ నియోజకవర్గం అగలి మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద మండల వైయస్సార్సీపి పార్టీ రైతులే ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను మరియు హంద్రీనీవా నీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై నిరసన తెలిపి వినతి పత్రం ఇవ్వడానికి నిర్ణయించింది. కావున వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు రైతులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరుచున్నాము. మన డిమాండ్లు దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పగటి పూటే 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని ఈ కార్యక్రమంలో డిమాండ్ చేద్దాం. మడకశిర ప్రాంతానికి ప్రస్తుతం ఉన్నటువంటి హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్కు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నీరు రావాలంటే పెనుకొండ హిందూపురం ప్రాంతాల నుండి చుట్టుకొని రావాల్సి ఉంది దీనివలన మన ప్రాంతానికి నీళ్లు రావాలంటే చాలా కష్టం అందుకోసం వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడకశిర కు బైపాస్ కెనాల్ మంజూరు చేసి టెండర్లు కూడా పిలవడం జరిగింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉన్న కాల్వ ద్వారా నీటిని అందించడానికి గాని ఈ బైపాస్ కెనాల్ గురించి కానీ పట్టించుకోవడం లేదు అందుకోసం ఈ కార్యక్రమంలో మడకశిర బైపాస్ కాలువ 1500 క్యూసెక్కులతో ఆగలి మరియు అమరాపురం ఉపకాల్వలు 500 క్యూసిక్కుల సామర్థ్యంతో వెంటనే చేపట్టాలి అని ఈ కార్యక్రమంలో డిమాండ్ చేద్దాం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రధాన కాలువ ను రెండు జీవోలు ద్వారా ప్రస్తుతం ఉన్న కాలువ సామర్థ్యంతోనే (2500 క్యూసెక్కులు) లైనింగ్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చింది. ఇది అమలు అయితే ఎడారి ప్రాంతాలైన అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాలో పాలిట మరణ శాసనమవుతుంది. అందుకోసమే మనమందరం గట్టిగా హంద్రీనీవా కాలువను15000 క్యూసిక్కుల సామర్థ్యంతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేద్దాం మన ప్రాంతాల జీవన్మరణ సమస్యలపై డిమాండ్ చేయడానికి కదిలి రావాలని సవినయంగా కోరుకుంటున్నాను.

# 68 బస్తాల రేషన్ బియ్యం సీజ్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



68 బస్తాల రేషన్ బియ్యం సీజ్ చేశామని టూ టౌన్ సీఐ తెలిపారు వివరాల్లోకి వెళితే...తొట్టంబేడు మండలం రెవెన్యూ అదికారులకు రేషన్ బియ్యం అక్రమంగా తరలి వెళుతున్నాయని రాబడిన సమాచారం మేరకు, బసవయ్యపాలెం శివార్లలో 68 బస్తాల ప్రభుత్వ రేషన్ బియ్యం తో అక్రమ రవాణాకు సిద్దంగా ఉన్న విని లారీ నెం. ఏపీ 26టికే 0577 వాహనాన్ని ఆపగా డ్రైవర్ రెవెన్యూ అదికారులను చూసి పారిపోయినాడని, లారీ ని రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అదికారులు సీజ్ చేసి, ఈ దినం అనగా బుధవారం సీనియర్ అసిస్టెంట్ బి. నారాయణ స్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ బియ్యం మొత్తం 68 బస్తాలు, 2907 కేజిలు, సుమారు రూ..87000 ఆయన అన్నారు

# ఎం వి ఆర్ ఫంక్షన్ హాల్ అనంత ఉద్యాన సమ్మేళనంలో పరిటాల సునీత

**నీరు ఉంటే బంగారు పంటలు పండించే రైతులు అనంతలో ఉన్నారు**

**ఎన్ని కష్టాలు ఎదురైనా దేశంలో నాణ్యమైన పండ్ల తోటలు పండిస్తున్నారు**

**సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు**

**దానిమ్మ, సీతాఫలంని జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:




నీరు ఉంటే బంగారు పంటలు పండించే రైతులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగర శివారులోని బుధవారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ అనంత ఉద్యాన సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె సమ్మేళనంలో పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన స్టాల్స్ ను అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి వనరులు లేకున్నా, రైతులు ఎంతో కష్టపడి పండ్ల తోటలు సాగు చేస్తున్నారన్నారు. కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టి చీనీ, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయ, సీతాఫలం, టమోటా వంటి పంటలు సాగు చేస్తున్నారన్నారు. వీటి ఉత్పత్తులకు దేశంలోనే మంచి గిరాకీ ఉంటుందని అన్నారు. అయితే రైతులకు మార్కెటింగ్ సౌకర్యం సరిగా లేక దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. పంటలు పండించిన తర్వాత నోటికందే సమయానికి ధరలు లేక నష్టపోవడం బాధాక రమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన ంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలన్న ఉద్దేశంలో ఉన్నారని,అయితే రైతులు పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యం, ధరలు కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన పంటలకు సరైన ధరలు లభిస్తే దేశంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు అగ్రగామి గా ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉద్యానవన పంటలకు చాలా నష్టం వాటిల్లుతుందని, అలాంటి సమయంలో ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ సమ్మేళనం జిల్లా ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు ప్రస్తుతం అధికారులు ఇచ్చిన పంటల జాబితాలో దానిమ్మ సీతాఫలం లేవని అయితే ఈ పంటలను కూడా జాబితాలో చేర్చాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ చైతన్యంతోనే మా సమస్యలు చట్టపరంగా పరిష్కరించుకుంటాం

**ధర్మవరం పట్టుచీరల తయారీ, వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 05:




ధర్మవరం రాజకీయ చైతన్యంతోనే, మా సమస్యలు చట్టపరంగా పరిష్కరించుకుంటామని ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజ రవి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని నేసే పేటలో గల కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులతో కలిపి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గిర్రాజు రవి మాట్లాడుతూ మా బాధలు కష్టాలు ఏ రాజకీయ నాయకులు పట్టించుకోలేదని, మా చేనేత కులస్తుడైన కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్కు ఇటీవల మా సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కృషి చేయడం జరిగిందని, ఇందులో భాగంగానే తాము ఈ నెల మూడవ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మా సమస్యలను పరిష్కారం కొరకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కూడా మా విషయములో స్పందించి తప్పకుండా మీ సమస్యల పరిష్కారానికై తాను కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నాయకత్వాన్ని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతోనే తాము అసోసియేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నో కష్ట నష్టాలు కూడా గురి కావడం జరిగిందని వారు బాధను వ్యక్తం చేశారు. తాము తయారుచేసిన చీరలను ఇతర రాష్ట్రాలకు, ముఖ్యమైన నగరాలకు నమ్మకంతో చీరలను విక్రయించడం జరిగిందని, కానీ మా వద్ద కొనుగోలు చేసిన వ్యాపారస్తులందరూ కూడా కోట్ల కొలది డబ్బులను చెల్లించక మమ్ములను ఇబ్బందులను పెట్టడమే కాదు, భయాందోళనకు గురి చేయడం, బెదిరించడం, దోపిడీకి గురి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కి చెక్ బౌన్స్ కేసులో కూడా బెయిల్ ఇవ్వడం పట్ల తాము ఎంతో నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడడం జరిగిందని తెలపడం జరిగిందన్నారు. తమ సమస్యలు విన్న ముఖ్యమంత్రి తాను స్పష్టంగా మీ సమస్యపై ప్రత్యేక నిఘా ఉంచుతూ న్యాయం చేస్తానని, మరో వారం తర్వాత నన్ను కలవాలని ముఖ్యమంత్రి చెప్పడం మాకెంతో సంతోషాన్ని బలాన్ని ఇచ్చిందని వారు స్పష్టం చేశారు. అందుకే ఈనెల 11వ తేదీ శనినారాయణ స్వామి దేవాలయంలో మా సమస్యలను పరిష్కరించుకోవడానికి పట్టణంలోని వ్యాపారస్తులతో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందుకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూడా హాజరు కారు ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశము అనంతరం ఈనెల 23వ తేదీన వందలాదిమంది వ్యాపారస్తులతో హైదరాబాద్కు తమ బాధ్యత విషయమై ప్రభుత్వంతో, అధికారులతో, రాజకీయ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి, మా డబ్బులు తెప్పించుకునే ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. వీలైతే అక్కడే నిరాహార దీక్షకు పూనుకుంటామని వారు స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు గుర్తు చేశారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టుచీరల కేంద్రం కు సమస్యలు వస్తే, పట్టించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని వారు తెలిపారు. రాజకీయ చైతన్యం పొందేలా రాజకీయ ఎదుగుదలకు తాము పోరాటం సలుపుతామని భవిష్యత్తులో తమ రాజకీయ సత్తాను చూపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నీలూరి శ్రీనివాసులు, రంగం ఆదినారాయణ, సభ్యులు బీరే కేశవ, ఉడుముల సంజీవ్, గిర్రాజు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి పై నాగబాబు వ్యాఖ్యలు ఖండించిన వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 05

జనసేన నాయకుడు నాగబాబు అన్నమయ్య జిల్లాలో పర్యటించినప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పైన చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఆయన వాడిన పదజాలం సిగ్గుచేటని శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి పేర్కొన్నారు. కూటమి నేతలకు ఎల్లో మీడియాకు పాడిందే పాడరా పాత పండ్ల దాసరి అన్న సామెతల పెద్దిరెడ్డి కుటుంబం పై ఇప్పటికే రెండుసార్లు ఇరువురు ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించిన విషయం విషయంపై ప్రచారం చేస్తూ వారి ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారని దీనివలన వారికి లభించే ప్రయోజనం శూన్యం,ప్రజలందరికీ వాస్తవాలు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. మదనపల్లి ఆర్డీవో ఆఫీస్ లో ఏర్పడిన అగ్ని ప్రమాదాన్ని ప్రభుత్వం ఆగమేఘాలపై హెలికాప్టర్లో ఉన్నతాధికారులను తరలించి ఈ సంఘటన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంట కట్టడానికి కృషి చేసిందని కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఏమి కనుగొన్నారో నాగబాబు ప్రజలకు వివరించాలి. ఈ సంఘటన లో 22 ఏ ఫైల్ దగ్ధమయ్యాయి పేర్కొన్నారని వాస్తవంగా 22 ఏ ఫైల్ ఆర్డిఓ కార్యాలయంలోనే కాక స్థానిక తాహసిల్దార్ మరియు కలెక్టరేట్లో కూడా ఉంటాయని విషయాన్ని గ్రహించాలని ఆయనకు పలికారు. ప్రశ్నించడానికి తన పార్టీ ఉద్భవించిందని ప్రకటించుకొనే ఆ పార్టీ నాయకులు ఎన్నికల హామీలను అమలు చేయలేమని చేతులెత్తేసి ముఖ్యమంత్రి ప్రకటిస్తే ఎందుకు మౌనం వహిస్తున్నారు. ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. సి పి ఎస్ రద్దు ఆ పార్టీ కూడా గట్టిగా హామీ ఇచ్చిందని ఎన్నికల తర్వాత ఆ హామీ విషయం గుర్తులేదా అని ఆనంద రంగారెడ్డి ప్రశ్నించారు. మొన్నటి బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ జీవనాడి గా చెప్పబడే పోలవరం ఎత్తు తగ్గిస్తూ ప్రకటిస్తే మీ వైఖరి ఏమిటో ఎందుకు ప్రజలకు వివరించడం లేదు. గతంలో ఎత్తు తగ్గింపు కు అంగీకరిస్తే దాదాపు 13 వేల కోట్లు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా కేంద్రం ప్రకటిస్తే రాష్ట్ర ప్రయోజనాల కోసం అంగీకరించలేదని విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని ఆనందరంగా రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పూర్వం నుండి సంపన్న కుటుంబం, వారి గ్రామం సమీపంలోని మండల కేంద్రమైన సదం గ్రామంలో ఆసుపత్రి ఏర్పాటు కోసం కోట్లాది రూపాయల విలువైన భూమిని దానంగా ఇచ్చారని ఆ ప్రాంతానికి వెళ్తే ప్రజలే చూపిస్తారని అన్నారు. ఎన్నికల హామీలను సూపర్ సిక్సు లను అమలు చేయక ప్రతిపక్ష పార్టీ నాయకుల పై తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్ట లేరని పేర్కొన్నారు.పదేపదే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు నమ్మిస్తామని భ్రమ నుండి బయటకు రావాలని ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు.

# ఆక్రమణలు తొలగింపు

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



రాబోవు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని బుధవారం ఆర్డీవో డీఎస్పీ మున్సిపల్ కమిషనర్ వన్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని దుకాణాల యజమానులకు సూచనలు ఇచ్చారు.

# రైతు సేవా కేంద్రంలో ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి




**వ్యవసాయ విస్తరణాధికారి పి.శ్రీనివాసులు**

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 05.

పొలము ఉన్న ప్రతి రైతు మీ సమీపంలోని రైతు సేవా కేంద్రం అధికారుల ద్వారా రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు తెలిపారు. సి యస్ పురం మండలంలోని ఉప్పలపాడు అరివేముల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసేటటువంటి వరి, ఉలవ, కంది పంటలను పరిశీలించడం జరిగింది ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు ను గమనించడం జరిగింది, దీని నివారణకు గాను ఎకరాకి ఐసోప్రోథియోలేన్ 40శాతం ఈ సి 300 యం ఎల్ పిచికారి చేయవలెను అని తెలిపారు. అలాగే వరి పంటలో సుడిదోమను కూడా గమనించడం జరిగింది దీని నివారణకు గాను పైమెట్రోజెన్ 120 గ్రాములు ఎకరానికి కలిపి పిచికారి చేయవలెనని పిచికారి చేసే సమయంలో పొలంలో నీరు తీసివేసి నాజిల్ ను దుబ్బు కింది వైపుకు తిప్పి మొదలు తడిచే విధంగా పిచికారి చేయవలెనని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ కంది పంటలో మరూక మచ్చల పురుగు మరియు కాయ ఈగ నివారణలో పాటించవలసినటువంటి సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది. కంది వేసినటువంటి రైతులు సీఎం యాప్ నందు రైతు సేవ కేంద్రాలలో అమ్మకాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు, అలాగే రబీ సీజన్లో సాగు చేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.వెంకట్ రెడ్డి, వి.శ్రీకాంత్ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



ఇండియన్ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1450 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 23,750 మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 1450 పాయింట్లు లాభపడి 78,658.59 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1397.07 పాయింట్ల లాభంతో 78,583.81 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 378.20 పాయింట్ల లాభంతో 23,739.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.07గా కొనసాగుతోంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.5 లక్షల కోట్లు పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ టారిఫ్ వార్ కు కాస్త బ్రేక్ ఇవ్వడంతో మార్కెట్లో ఫుల్ జోష్ వచ్చింది. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించడంతో ట్రేడ్ వార్ మొదలైందనే భయాలతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. ఆసియా మార్కెట్లతో పాటు ఇండియన్ మార్కెట్లు కూడా దారుణంగా పడిపోయాయి. అయితే తాజాగా ట్రేడ్ వార్ ను 30 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ వాణిజ్యంలో తాత్కాలిక ఉపశమనం కలిగినట్లైంది. దీంతో మార్కెట్లు లాభాల బాటపట్టాయి.

## ఆఫీసుకు తప్పక రావాల్సిందే..




కరోనా సమయంలో మొదలైన ఇంటి నుంచి పని విధానం, ఆ తర్వాత హైబ్రిడ్ పద్ధతికి కార్పొరేట్ కంపెనీలు వరుసగా ఫుల్‌స్టాప్ పెడుతున్నాయి. తాజాగా వర్క్ ఫ్రమ్ హోమ్, హైబ్రిడ్ వర్క్ సదుపాయాన్ని ఎత్తివేస్తున్నట్లు టెక్ కంపెనీ డెల్ స్పష్టం చేసింది. ఈ విధానానికి శాశ్వతంగా స్వస్తి పలుకుతున్నట్లు వెల్లడించింది. మార్చి 3వ తేదీ నుంచి ఈ నిబంధన అమలులోకి వస్తుందని డెల్ సిఇఒ మైఖెల్ డెల్ తెలిపారు. ఉద్యోగులు వారానికి ఐదు రోజులు ఆఫీసుకు రావాల్సిందేనని పేర్కొన్నారు.. డెల్ కార్యాలయాలకు సమీపంలో గంట ప్రయాణ సమయం ఉన్న ఉద్యోగులకు ఈ కొత్త ఆదేశాలు వర్తిస్తాయన్నారు.. మరింత దూరంలో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పనిచేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు.

# అదానీ అవినీతి ముమ్మాటికి నిజమే

## హిండెన్‌బర్గ్ ఫౌండర్ ఆండర్సన్ వెల్లడి




ప్రముఖ బిలియనీర్ గౌతం అదానీ అవినీతిపై తాము ఇచ్చిన రిపోర్ట్‌కు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని అమెరికన్ షార్ట్ సెల్లర్ రీసెర్చ్ ఎజెన్సీ హిండెన్‌బర్గ్ ఫౌండర్ నథన్ అండర్సన్ అన్నారు. అదానీ గ్రూపునే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నామనే విషయాన్ని ఆండర్సన్ తొలిసారి వెల్లడించారు. అదానీ గ్రూప్ తన కంపెనీల ఆదాయాన్ని పెంచడానికి, షేర్ల ధరలను మార్చడానికి విదేశీ బినామీ, షెల్ కంపెనీలను వాడుకుందని.. అదానీ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని గతేడాది జనవరిలో హిండెన్‌బర్గ్ సంచలన రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ దెబ్బతో ఆ సమయంలో స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు కంపెనీల విలువ దాదాపు రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. ఏదైనా చట్టపరమైన లేదా మరేదైనా బెదిరింపు వల్ల ఇటీవల తన సంస్థను మూసివేయాలని నిర్ణయించలేదన్నారు. పని భారం వల్లే మూసివేశామన్నారు. అదానీ గ్రూప్‌నకు వ్యతిరేకంగా ఉన్న నివేదికతో సహా తన అన్ని నివేదికలకు 100 శాతం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కొన్ని మీడియా గ్రూపుల్లో అదానీ అక్రమాలపై వచ్చిన రిపోర్ట్‌ల ఆధారంగా తాము అదానీ గ్రూపునపై పరిశోధన చేపట్టాలని నిర్ణయించామన్నారు. మీడియా కథనాలను నిశితంగా పరిశీలించామని.. సాక్షాలను సంపాదించామన్నారు. దాదాపు 100 పేజీల సాక్ష్యాలను రిపోర్ట్‌లో పొందుపర్చామన్నారు. ''మేము ఎల్లప్పుడూ భారతదేశ సామర్థ్యాన్ని విశ్వసిస్తున్నాము. మార్కెట్ పారదర్శకత. బలమైన కార్పొరేట్ పాలన భారతదేశ వృద్ధికి మద్దతునిచ్చే అంశాలుగా చూస్తాము.'' అని ఆండర్సన్ పేర్కొన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను మూసివేస్తున్నట్లు జనవరిలో ఆండర్సన్ ప్రకటించాడు. చట్టపరమైన లేదా వ్యక్తిగత బెదిరింపుల వల్ల ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. పని భారం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. హిండెన్‌బర్గ్‌ను మూసివేసినప్పటికీ అదానీ గ్రూప్‌తో సహా అన్ని సంస్థ నివేదికలు ఖచ్చితమైనవని అండర్సన్ సమర్థించుకున్నారు. అయితే రెగ్యులేటరీ సంస్థలు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా.. తాము పారదర్శకత అవసరమయ్యే సమస్యల గురించి పరిశోధించడం, వ్రాయడం వరకే తమ బాధ్యత అని.. మిగితావి తమ చేతుల్లో ఉండవన్నారు.

# బంగారం ధర ఆల్ టైమ్ రికార్డు



బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుకుంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. బుధవారం ఉదయం ఆల్‌టైమ్ రికార్డు ధరకు బంగారం చేరుకుంది. నమోదైన వివరాల ప్రకారం.. 24 క్యారట్ల బంగారంపై రూ. 1,040 పెరగగా, 22 క్యారట్ల బంగారంపై రూ. 950 పెరిగింది. దీంతో దేశంలో 24 క్యారట్ల బంగారం ధర రూ. 87 వేలకు చేరగా.. 22 క్యారట్ల బంగారం రూ.79,050గా నమోదైంది. ఇక కేజీ వెండి ధర రూ. 97,302గా ఉంది. బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేల మార్కుకు చేరుకుంది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి ముఖ్య కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరలేపిన వాణిజ్య యుద్ధమేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లు కూడా భారీగా పతనం అవుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ తోడుకావడంతో బంగారం విక్రయాలు పెరుగుతున్నాయి.

# స్పోర్ట్స్

## ఎవరికి చోటు-ఎవరిపై వేటు?

# అదృష్టం వరించేది ఎవరినో?



2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో బ్యాటర్-కీపర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే ప్రశ్న ప్రస్తుతం చర్చకు వస్తోంది. రిషబ్ పంత్ లేదా కెఎల్ రాహుల్, ఈ ఇద్దరి ఆటగాళ్ల మధ్య ఎంపిక గమనించినప్పుడు, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గురువారం నుండి ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఈ ఎంపికపై ఆసక్తికరమైన ఆధారాలను అందిస్తుంది. ఈ శిక్షణా సెషన్‌లో రాహుల్ తన బ్యాటింగ్ పరిమితులను పెంచే ప్రయత్నం చేస్తూ, వికెట్ కీపింగ్ కసరత్తులు కూడా నిర్వహించాడు. అతను అత్యంత ఖచ్చితత్వంతో వికెట్ కీపింగ్ చేయడానికి తన కసరత్తును పెంచుకుంటూ, భారత జట్టులో వికెట్ కీపర్‌గా తన స్థాయిని నిరూపించాడు. పంత్ బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాడు. ఒంటి చేత్తో సిక్సర్లు, చీకింగ్ ర్యాంప్‌లు, తన ట్రేడ్‌మార్క్ ఫాలింగ్ స్లాగ్, రివర్స్ స్వీప్‌లను చేస్తూ స్పిన్నర్లను అశ్రద్ధగా తలపించాడు. రాహుల్ తమ దృష్టిలో క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తాడు, అతని స్థిరత్వం భారత టాప్ ఆర్డర్‌లో ఉపయోగకరమైనది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాహుల్ బాగా రాణించాడు, 452 పరుగులు చేసినప్పటికీ, పంత్ అనౌన్స్ చేయని అనూహ్యత, శక్తి, పెద్ద స్కోర్లను సాధించగల సామర్థ్యం అతన్ని మరింత విలువైన ఎంపికగా మారుస్తుంది. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో, రాహుల్ 31, 0 పరుగులు చేశాడు, అయితే పంత్ మూడవ గేమ్‌లో 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. భారత జట్టు ఎంపికను కష్టతరంగా తీసుకోవడం, అందులో అయ్యర్‌కు నష్టం కలిగించే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలింగ్ విషయంలో మహ్మద్ షమీ తన అనుభవాన్ని చాటుకున్నాడు. సర్జరీ నుండి కోలుకున్న షమీ, పేస్ అటాక్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలని భావించాడు. అతను దాదాపు గంటన్నర పాటు పూర్తి వంపులో బౌలింగ్ చేశాడు, ఈ మధ్యలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఈ సవాలను ఆస్వాదించాడు. ఇక యువ బౌలర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల పనిభారం తక్కువగా ఉన్నప్పటికీ, కోహ్లీ-రోహిత్ వైట్ బాల్ తో అద్భుతమైన ప్రదర్శన చేశారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ దాడి చేస్తూ తమ దూకుడును కొనసాగించాడు, కోహ్లీ అద్భుతమైన డ్రైవ్‌లతో తన క్లాసిక్ శైలిని చూపించాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలకమైన ఎంపికలపై ప్రాథమిక ఆధారాలను అందిస్తూనే, 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి దారితీస్తుంది. రాహుల్, పంత్, షమీ, కోహ్లీ, రోహిత్ తదితర ఆటగాళ్ల ప్రదర్శన ఆత్మవిశ్వాసం పెంచుతుంది, మరింత కఠినమైన నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అవకాశం ఇస్తుంది.

## సచిన్, లారా, బ్రాడ్‌మన్ కాదంట..

### అతడే ఆల్ టైమ్ గ్రేట్ అని తేల్చేసిన ఆసీస్ లెజెండ్




ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ క్రికెటర్‌గా ఎవరు నిలిచారనే అంశంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. చాలా మంది అభిమానులు సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, డాన్ బ్రాడ్‌మన్ వంటి దిగ్గజాలను ఊహించినా, పాంటింగ్ మాత్రం దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లిస్‌ను 'గ్రేటెస్ట్ క్రికెటర్'గా అభివర్ణించారు. "జాక్వెస్ కల్లిస్‌నే ఇప్పటివరకు ఆడిన గొప్ప క్రికెటర్ అని నేను భావిస్తున్నాను. 13,000 టెస్ట్ పరుగులు, 45 సెంచరీలు, 300 వికెట్లు! వీటిలో ఏదైనా ఒక్కటి సాధించినా అది గొప్ప విషయం. కానీ కల్లిస్ రెండింటినీ సాధించాడు. అతను అసలు క్రికెటర్‌గా పుట్టాడు," అని పాంటింగ్ 'ద హెూవీ గేమ్స్' పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. "అతను స్లిప్స్‌లో అద్భుతమైన క్యాచర్. కొంత అసాధారణ శైలి ఉన్నప్పటికీ, అతను ఇప్పటివరకు క్యాచ్ ఏదీ వదలలేదు. అతని నైజం నిశ్శబ్దంగా ఉండటంతో, అతని గొప్పతనాన్ని చాలామంది మర్చిపోయారు," అని పాంటింగ్ అభిప్రాయపడ్డారు. జాక్వెస్ కల్లిస్, క్రికెట్ చరిత్రలోని ఒక అద్భుతమైన ఆల్-రౌండర్‌గా నిలిచాడు. అతను టెస్ట్ మరియు వన్డే క్రికెట్‌లో 10,000ం పరుగులు సాధించి, 200ం వికెట్లు తీసిన ఏకైక ఆటగాడు. 12,000ం పరుగులు మరియు 500ం వికెట్లు తీసిన ఏకైక క్రికెటర్. అతనికి 23 సార్లు టెస్ట్ క్రికెట్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మొత్తం 57 సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు గెలుచుకున్నాడు. 2007లో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో, మొదటి ఇన్నింగ్స్‌లో 155 పరుగులు చేసి, రెండవ ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో దక్షిణాఫ్రికా విజయానికి దోహదం చేశాడు. జాక్వెస్ కల్లిస్ తన కెరీరులో 10,000ం టెస్ట్ పరుగులు, 12,000ం వన్డే పరుగులు సాధించి, బ్యాటింగ్‌లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. అతను 45 టెస్ట్ సెంచరీలు, 17 వన్డే సెంచరీలు చేశాడు. అలాగే, బౌలింగ్‌లో కూడా జాక్వెస్ కల్లిస్ 200ం టెస్ట్ వికెట్లు మరియు 270ం వన్డే వికెట్లు తీసి, ఆల్-రౌండర్‌గా తన ప్రతిభను నిరూపించాడు.

## రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ సంచలన నిర్ణయం!



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పేలవమైన ఆటతీరుపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ను నడిపించే బాధ్యతలను రోహిత్ శర్మకు అప్పగించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికలను బీసీసీఐకి చెప్పాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఇప్పుడు తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. ఈ క్రమంలోనే హిట్ మ్యాన్ రిటైర్మెంట్ గురించి తరచుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కాస్త కఠినంగా వ్యవహరించి రోహిత్ నుంచి సరైన సమాధానం కోరింది. ఒక నివేదిక ప్రకారం, టీం ఇండియా సెలెక్టర్లు 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక వేయాలనుకుంటున్నారు. ఈక్రమంలో రోహిత్ శర్మ వైఖరి కూడా స్పష్టంగా ఉండాలి. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి పెద్ద టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియాలో మార్పు దశ రావచ్చని భావిస్తున్నారు. రోహిత్ శర్మ భవిష్యత్తు కూడా ఛాంపియన్స్ ట్రోఫీపై నే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో అతను అద్భుతంగా రాణించాలి. టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికను సమర్పించాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా లేదా ఆటను కొనసాగిస్తాడా? అన్నది పూర్తి క్లారిటీ రానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ప్రణాళికలేంటో రోహిత్ నిర్ణయించుకోవాలని బీసీసీఐ సూచించింది. ఎందుకంటే రాబోయే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రపంచ కప్ కోసం జట్టు యాజమాన్యం కొన్ని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ నిర్ణయం కూడా కీలకం కానుంది. ఫిబ్రవరి 20 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా తన పోరాటాన్ని ప్రారంభించనుంది. దీనికి ముందు, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్‌లో కూడా టీం ఇండియాకు రోహిత్ శర్మనే నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో రాణించడం ద్వారా తనపై వస్తోన్న విమర్శలకు రోహిత్ జవాబు చెప్పాలని అతని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు.



# 'పుష్ప రాజ్'కు దాసోహం అంటున్న హాలీవుడ్

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు. కొన్ని ఆధునిక హాలీవుడ్ సినిమాల కంటే మెరుగ్గా ఉంది. మార్వెల్‌కు బడ్జెట్ ఉంది కానీ.. ఈ రేంజ్ సృజనాత్మకత లేదు. ఒక సూపర్ హీరో సినిమాను 20 సార్లు రీమేక్ చేయడానికి బదులుగా హాలీవుడ్ ఈ సినిమా నుండి నోట్స్ తీసుకోవాలి. ఇదొక మ్యాడ్‌నెస్, మంచి మార్గంలో ఈ సినిమా రెసిపీని మార్వెల్‌కు చూపించండి. సినిమాలంటే ఇలా ఉండాలి. రియాలిస్టిక్ సినిమాలు చూసి బోర్ కొడుతోంది. ఇది అన్‌బిలివ్‌బుల్

## రాజమౌళి ఏం ప్లాన్ చేస్తున్నావ్ సామి.. ఆందోళనలో మహేష్ ఫ్యాన్స్



దర్శకధీరుడు రాజమౌళి.. మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ SSMB 29'. ఇప్పటికే ఈ సినిమాపై అనేక వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటివరకు ఈ చిత్రంలో హీరోయిన్ గా హాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటించున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. అలాగే మలయాళ నటుడు పృథ్వీ రాజ్ సుకుమారన్ ఇందులో నటిస్తున్నాడా లేదా అనేది ఇంకో చర్చ మారింది. ప్రియాంక చోప్రాతో పాటు మరో హాలీవుడ్ బ్యూటీని కూడా సినిమా కోసం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగానే తెరపైకి మరో అంశం వచ్చింది.సినిమా థియేటర్లు రాజమౌళి, మహేష్ ల ప్రాజెక్ట్ 2027 లేదా 2028లో థియేటర్ లలో వచ్చే అవకాశముంది. అడవుల్లో సాగే సాహస ప్రపంచ యాత్ర నేపథ్యంలో ఈ కథను తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ కథను పూర్తిగా ఒకే పార్టులో రాజమౌళి చూపించగలడా అనే కొత్త చర్చ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే ఈ కథను మూడు భాగాలుగా రాజమౌళి తీర్చిదిద్దనున్నాడని పలు కథనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే మొదటి భాగం పూర్తి కాగానే రెండవ భాగం షూట్ చేస్తారా అనేది కొత్త ప్రశ్నగా మారింది. వెంటనే మహేష్ డేట్లు ఇస్తాడా? వెకేషన్ పరిస్థితి ఏంటి? ప్రభాస్ తన 5 ఏళ్ల పీక్ కెరీర్ ని రాజమౌళి కి సమర్పించుకున్నట్లు మహేష్ సమర్పించుకుంటాడా? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ఈ వార్తల్లో ఎంతో నిజం ఉందో తెలీదు కాని రాజమౌళి విజన్ ని సంశయించలేము. దీంతో మహేష్ అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

ఇదిలా ఉండగా రాజమౌళి SSMB 29' కోసం నటీనటులు, సాంకేతిక నిపుణులతో చిత్రబృందం నాన్-డిస్‌క్లోజ్ అగ్రిమెంట్ చేయించినట్లు తెలుస్తోంది. ఈ సినిమా విషయంలో ఎలాంటి లీకులు కాకుండా చిత్ర బృందం భారీగా ప్లాన్ చేసింది. ఈ సినిమాని దుర్గ బ్యానర్ పై నారాయణ నిర్మిస్తున్నారు

## ఈ కుర్రాడు టాకాఫ్ ది ఇండస్ట్రీ

ఇండస్ట్రీలో ఎవరి టైమ్ ఎప్పుడు ఎలా టర్న్ అవుతుందో చెప్పడం కష్టం. ఎందుకంటే ఒక్కోసారి ఒక్క రోజులోనే జాతకాలు మారిపోతుంటాయి. అలా ఈ మధ్య సోషల్ మీడియాతో పాటు ఇండస్ట్రీలోనూ ఎక్కువగా వినిపిస్తున్న పేరు రాగ్ మయూర్ ఇంతకీ ఎవరీయన అనుకుంటున్నారు కదా..? కొందరు పేర్ల కంటే కూడా క్యారెక్టర్స్‌తోనే ఎక్కువగా గుర్తుంటారు. రెండేళ్ళ కింద తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన కీడా కోలా సినిమాలో హీరో పక్కనే ఉండే ఓ పాత్ర ఉంటుంది కదా.. అతడే రాగ్ మయూర్. తెలంగాణ యాసలో అదిరిపోయే నటనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దానికంటే ముందే కోవిడ్ టైమ్‌లో సినిమా బండిలో తన పర్ఫార్మెన్స్‌తో మంచి మార్కులు వేయించుకున్నాడు రాగ్. ఇప్పుడు సివరపల్లి వెబ్ సిరీస్‌తో బాగా రిజిష్టర్ అయ్యాడు. ఇంకా చెప్పాలంటే ఒకేరోజు హీరోగా, విలన్‌గా మారి.. మెప్పించాడు రాగ్ మయూర్. అదెలా అంటే.. సుకుమార్ కూతురు సుకృతా బండ్రెడ్డి నటించిన గాంధీ తాత చెట్టు సినిమాలో ప్రతినాయక ఛాయలున్న పాత్ర చేసి విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడీయన. ఇటు సివరపల్లి, అటు గాంధీతాత చెట్టు ఒకేరోజు విడుదల కావడం గమనార్హం. ఈ రెండింటిలోనూ రాగ్ మయూర్ విభిన్న పాత్రలలో కనిపించాడు. దాంతో ఈ కుర్రాడి గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతుందిప్పుడు. ముఖ్యంగా సివరపల్లి వెబ్ సిరీస్ గురించి ప్రస్థావించినపుడు అందులో రాగ్ మయూర్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిందే. అంత న్యాచురల్‌గా ఆ పాత్రలో నటించాడు రాగ్. పంచాయత్ రీమేక్ అయినా కూడా.. తెలుగులో తెలంగాణ యాసతో అద్భుతంగా నటించాడీయన. ఆ మధ్య వీరాంజనేయులు విహారయాత్ర అనే ఒరిజినల్ సినిమా కూడా ఒకటి చేసాడు రాగ్. మొత్తానికి రొటీన్ కాకుండా.. కాస్త విభిన్నమైన పాత్రలు చేస్తూ మంచి నటుడిగా స్థిరపడాలని భావిస్తున్నాడు రాగ్ మయూర్. ఇప్పటికే గీత ఆర్ట్స్ 2లో ఓ సినిమాతో పాటు.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న పరదా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న గరివిడి లక్ష్మిలో కీలక పాత్రలు చేస్తున్నాడు రాగ్ మయూర్.



## ట్రెండీ డ్రెస్‌లో అదిరిపోయిన మెహ్రీన్

మెహ్రీన్ ఫిర్జాదా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఈ అమ్మడు కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఈ చిన్నది. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మొదట్లో వరస సినిమాలో ఫుల్ బిజీ అయిపోయిన ఈ ముద్దుగుమ్మ కు ప్రస్తుతం ఆఫర్స్ రావడం లేదని తెలుస్తోంది. ఈ అమ్మడు మొదట్లో మహానుభావుడు, రాజాది గ్రేట్, జవాన్, పంతం, కవచం, ఎఫ్2,ఎంత మంచివాడవురా, లోకల్ బాయ్, అశ్వద్ధామ, మంచిరోజులు వచ్చాయి, ఎఫ్ 3 వంటి సి నిమాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదనే చెప్పవచ్చు. అయితే సినిమాల పరంగా మెహ్రీన్ అభిమానులకు దూరంగా ఉన్నా, వరస ఫొటో షూట్స్‌తో మాత్రం వారిని ఎప్పటికీ పలకరిస్తూనే ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ ఢిల్లీ వీధుల్లో తిరుగూ ఫుడ్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. రెడ్ సూట్‌లో ఈ అమ్మడు చూడముచ్చటగా ఉంది. ప్రస్తుతం మెహ్రీన్‌కు సంబంధించిన ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.

